# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 260, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) బుధవారం - 04 - డిసెంబర్ - 2024


## నన్ను హత్య చేసేందుకు ఎన్నో కుట్రలు జరిగాయి

అవామీ లీగ్ కార్యక్రమానికి వర్చువల్ గా హాజరైన షేక్ హసీనా




బంగ్లాదేశ్ లో అనిశ్చితికి మహమ్మద్ యూనస్ కారణమని విమర్శ

తాను అక్కడే ఉంటే మారణహోమం జరిగేదని వ్యాఖ్య

## పవన్‌కు అమిత్ షా ప్రశంసలు

పవన్ కల్యాణ్‌ను క్రౌడ్‌పుల్లర్‌గా అభివర్ణించిన కేంద్రమంత్రి అమిత్ షా




మహారాష్ట్రలో పవన్ ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో మహాయుతి అభ్యర్థుల గెలుపు

తమ గెలుపులో పవన్ కల్యాణ్ భాగస్వామ్యమయ్యారన్న అమిత్ షా

## బందీలను విడిచిపెట్టండి.. లేదంటే నరకం చూస్తారు..

## హమాస్‌కు ట్రంప్ హెచ్చరిక




జనవరి 20న అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనున్న ట్రంప్

ఆలోగా బందీలను విడుదల చేయాలని హుకుం

లేదంటే చరిత్రలోనే ఇప్పటి వరకు చూడని పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిక

## జిల్లాలపై జిగిబిగి... బాబు నెత్తిన భారం... !




కొత్త జిల్లాలను ఏం చేయాలి

డిప్యూటీ సీఎం పవన్ కల్యా ణ్.. కొత్త జిల్లాలపై ఆసక్తి చూపించడం లేదు

అమరావతి,: కొత్త జిల్లాలను ఏం చేయాలి? రద్దు చేయడమా..? కొనసాగించడమా? ఇదీ.. ఇప్పుడు సీఎం చంద్రబాబు ముందున్న కీలక విషయం. కొత్త జిల్లాలను ఏం చేయాలి? రద్దు చేయడమా..? కొనసాగించడమా? ఇదీ.. ఇప్పుడు సీఎం చంద్రబాబు ముందున్న కీలక విషయం. కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది

# ఏపీ కేబినెట్‌లో కీలక నిర్ణయాలు..

వాటికి ఆమోదం

ముగిసిన ఏపీ క్యాబినెట్ సమావేశం...

సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ సమావేశం

వివిధ ప్రభుత్వ పాలసీలకు మంత్రివర్గం ఆమోదం

జల్ జీవన్ మిషన్ ఆలస్యం కావడంపై సీఎం చంద్రబాబు అసంతృప్తి

## బియ్యం అక్రమ రవాణా అంశంపై చర్చ



అమరావతి: ఏపీ కేబినెట్ పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. ఇవాళ(మంగళవారం) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 10 అంశాలపై కీలకంగా చర్చించారు. పలు పాలసీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 3గంటల పాటు ఈ సమావేశం సాగింది. జలజీవన్ మిషన్ సక్రమ వినియోగంలో జాప్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ డీపీఆర్‌ల స్థాయి దాటి ఎందుకు ముందుకెళ్లట్లేదని అధికారులను సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ప్రతీ ఒక్కరికీ తాగునీరు అందించే ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం




చేసుకోవట్లేదని ఢిల్లీలోనూ చెబుతున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. బ్యూరోక్రసీ ఆలస్యం కావడం వల్లే మంచి పథకం సద్వినియోగం కావట్లేదని ముఖ్యమంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో..

## ఇక ప్రజా పోరాటాలే..

### 4న వైఎస్సార్‌సీపీ రాష్ట్రస్థాయి సమావేశం



- భారీగా కరెంటు ఛార్జీలు పెంచి ప్రజల నడ్డివిరుస్తోంది చంద్రబాబు సర్కార్.
- ధాన్యం సేకరణ అంశంతో పాటు రైతులను దోచుకుంటున్న దళారులు
- ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలపై చర్చ

గుంటూరు,: వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన రేపు ఆ పార్టీ రాష్ట్రస్థాయి సమావేశం జరగనుంది. పార్టీ బలోపేతం అంశంతో పాటుగా చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజాపోరాటం ఎలా చేయాలనే అంశంపైనా రేపటి సమావేశం ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. తాడేపల్లిలో నేడు జరగబోయే భేటీలో..

## పులివెందుల కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోంది




- మనోహర్ కు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి లేఖ
- వేంపల్లి, ముదిగుబ్బ వైసీపీ నేతలు బియ్యం అక్రమ రవాణాలో కీలకంగా ఉన్నారన్న ఎమ్మెల్సీ
- మిత్రమనాయుడు అక్రమ రవాణాలో కీలక పాత్ర పోషించాడని ఆరోపణ

## సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంగా ఏక్‌నాథ్ షిండే...

### ఎల్లుండి మహారాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు




- ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎం అంటూ జాతీయ మీడియాలో వార్తలు
- డిప్యూటీ సీఎంగా అజిత్ పవార్ కూడా ప్రమాణం చేస్తారని కథనాలు
- నేడు శాసనసభాపక్ష నేతను ఎన్నుకోనున్న బీజేపీ ఎమ్మెల్యేలు

న్యూఢిల్లీ,: దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా, ఏక్‌నాథ్ షిండే ఉపముఖ్యమంత్రిగా మహాయుతి కూటమి ఎల్లుండి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. సీఎం పదవి, మంత్రివర్గం ఏర్పాటుపై మహాయుతి కూటమిలో పది రోజులుగా చర్చలు సాగుతున్నాయి. ఫలితాలు వచ్చి పది రోజులు దాటింది. అయితే వివిధ కారణాలతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు

# పెద్దల సభలో జెండా పాతడమే లక్ష్యం..

డిసెంబర్ 10 వరకు నామినేషన్ దాఖలు

టీడీపీ నుంచి బీదా మస్తాన్ రావు

బీజేపీ నుంచి అర్. కృష్ణయ్య..!

మోపిదేవి స్థానానికి సానా సతీష్..?

### ఏపీ నుంచి కొత్త రాజ్యసభ సభ్యులు వీళ్లే..




అమరావతి,: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికల హడావిడి మొదలైంది. ముగ్గురు సభ్యుల రాజీనామాతో ఖాళీ అయిన స్థానాలకు మంగళవారం(డిసెంబర్ 3) నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. డిసెంబర్ 10 వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు గడువు ఉంది. మరి, రాజ్యసభ రేసులో ఎవరున్నారు?. ఏ పార్టీ నుంచి ఎవరు సీటు ఆశిస్తున్నారు?. అన్నదీ ఆసక్తికరంగా మారింది. వైఎస్ఆర్సీపీ సభ్యులుగా కొనసాగిన మోపిదేవి వెంకట రమణ, బీదా మస్తాన్ రావు, అర్ కృష్ణయ్యలు రాజీనామా చేయడంతో ఈ ఉపఎన్నికలు అనివార్యమయ్యాయి. ఈ రాజీనామాలు రాష్ట్రంలో మారిన అధికారం, రాజకీయ పరిణామాలకు అనుగుణంగా జరిగాయన్నది విశ్లేషకుల భావిస్తున్నారు. వైఎస్ఆర్సీపీ కి రాజీనామా చేసినా తిరిగి టీడీపీ నుంచి బీదా మస్తాన్ రావు, బీజేపీ నుంచి అర్ కృష్ణయ్యలు తిరిగి ఉపఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. మిగతా 2లో..

## అల్మాస్‌గూడలో హైడ్రా కూల్చివేతలు

ఏకధాటిగా కూల్చివేతలు..

పూర్తిస్థాయిలో బాధ్యతలు...

హైడ్రాకు జీహెచ్ఎంసీ అధికారుల బదిలీ..


## హైడ్రా కూల్చివేతలు మళ్లీ స్టార్ట్..

# టెన్షన్ టెన్షన్




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో చెరువులపై అక్రమ నిర్మాణాల కూల్చివేతల కోసం కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న సంచలన నిర్ణయమే హైడ్రా . ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న చాలా అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చి వేసింది. రాష్ట్ర చరిత్రలోనే హైడ్రా ఏర్పాటు చేసిన 100 రోజుల వ్యవధిలోనే 300 అక్రమ నిర్మాణాలకు పైగా నేలమట్టం చేసింది. ప్రభుత్వ ఆస్తులు, చెరువుల పరిరక్షణ కోసం జూలై 19వ తేదీన హైడ్రాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో 99ను తీసుకువచ్చింది. దీంతో జూలై 26 నుంచి కూల్చివేతలను మొదలుపెట్టింది హైడ్రా. ఇప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చివేసింది. 100 రోజుల్లో 120 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించింది. జీహెచ్ఎంసీతో పాటు 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల్లో హైడ్రా దూకుడు మామూలుగా లేదు. మిగతా 2లో..

## ఏపీని వెంటాడుతున్న మరో అల్పపీడనం... మరికొన్ని రోజులు వర్షాలే!




- డిసెంబర్ 9 నుంచి 16వ తేదీ మధ్య అల్పపీడనం ఏర్పడే ఛాన్స్
- దక్షిణ కోస్తా జిల్లాలపై ప్రభావం ఎక్కువని ఐఎండీ అంచనా
- ఫెయింజల్ తుఫాన్ తీరం దాటినా ఆగని వర్షాలు

## రేవంత్‌రెడ్డి ఏడాది పాలనే మోసం, దగా..

### హరీష్‌రావు స్ట్రాంగ్ వార్నింగ్




- రేవంత్.. నువ్వు ఎన్ని బ్లాక్‌మెయిల్స్ చేసినా భయపడను..
- దేవుళ్లను సైతం దగా చేశావ్..
- మోసాలను ఈ నెల 7న ప్రజలకు పూర్తిస్థాయిలో వివరిస్తా

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు లో మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఇవాళ(మంగళవారం) కేసు నమోదైంది. సిద్ధిపేటకు చెందిన కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని పంజాగుట్ట పోలీసులకు చక్రధర్ ఫిర్యాదు చేశారు. దీంతో హరీష్ రావుతో పాటు టాస్క్ ఫోర్స్‌లో

# నన్ను హత్య చేసేందుకు ఎన్నో కుట్రలు జరిగాయి

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ,:** బంగ్లాదేశ్ లో పరిస్థితులు నానాటికీ దిగజారుతున్నాయి. హిందువులు, మైనార్టీలపై అక్కడ జరుగుతున్న దాడులపై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో భారత్ లో ఒక రహస్య ప్రదేశంలో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో నెలకొన్న అనిశ్చితికి తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్ కారణమని ఆమె అన్నారు. మూక హత్యలకు కారణమయ్యానంటూ తనపై కేసులు పెడుతున్నారని... వాస్తవానికి విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఆందోళనలకు కుట్ర పన్నింది యూనస్ అని చెప్పారు. ఇప్పుడు బంగ్లాదేశ్ లో ఉపాధ్యాయులు, పోలీసులు ఇలా అందరిపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని ఆలయాలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. అల్లర్ల వెనకున్న మాస్టర్ మైండ్ యూనసేనని చెప్పారు. తన తండ్రి మాదిరే తనను కూడా హత్య చేసేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని హసీనా తెలిపారు. వాటిని ఎదుర్కోవడానికి తనకు అరగంట సమయం కూడా పట్టదని... తన భద్రతా సిబ్బంది కాల్పులు జరిపి ఉంటే ఎంతో మంది ప్రాణాలు కోల్పోయేవారని చెప్పారు. అధికారం కోసం తాను అక్కడే ఉంటే మారణహోమం జరిగేదని అన్నారు. ప్రజలను విచక్షణారహితంగా చంపేస్తుండటంతోనే తాను దేశం విడిచి వెళ్లాలనే నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ఆందోళనకారులపై కాల్పులు జరపవద్దని తన భద్రతా సిబ్బందికి చెప్పానని తెలిపారు. షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ కార్యక్రమం న్యూయార్క్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె వర్చువల్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు.

# పవన్‌కు అమిత్ షా ప్రశంసలు

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ,:** జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొని మహాయుతి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేసిన విషయం తెలిసిందే. పవన్ ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో సభలకు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు. ఆయా నియోజకవర్గాల్లో మహాయుతి అభ్యర్థులు విజయం సాధించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ను ప్రజాకర్షక నేత (క్రౌడ్‌పుల్లర్)గా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అభివర్ణిస్తూ ప్రశంసించారు. మహారాష్ట్రలో పవన్ ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాల్లో మహాయుతి అభ్యర్థులు గెలిచారన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షాను లోక్ సభలో జనసేన పక్ష నాయకుడు బాలశౌరి నిన్న ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. మహారాష్ట్ర ప్రజల్లో ఉన్న ఆదరణతో తమ గెలుపులో పవన్ కల్యాణ్ భాగస్వామ్యమయ్యారని అమిత్ షా ప్రశంసించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి విజయం సాధించినందుకు బాలశౌరి అమిత్ షాకు అభినందనలు తెలిపారు.

### బందీలను విడిచిపెట్టండి.. లేదంటే నరకం చూస్తారు..

# హమాస్‌కు ట్రంప్ హెచ్చరిక

మొదటి పేజి తరువాయి

నేషనల్ డెస్క్: అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టబోతున్న డొనాల్డ్ ట్రంప్ గాజా ఉగ్రవాదులకు తీవ్ర హెచ్చరికలు జారీచేశారు. తాను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించే నాటికి బందీలను విడిపెట్టాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య 14 నెలల క్రితం ప్రారంభమైన యుద్ధం నేటికీ కొనసాగుతోంది. హమాస్ చెరలో ఉన్న బందీలను విడిపించే ఒప్పందాన్ని చేయడంలో బైడెన్ ప్రభుత్వం విఫలమైంది. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజాగా ఈ హెచ్చరికలు చేశారు. "నేను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించే జనవరి 20కి ముందు బందీలను విడుదల చేయకుంటే మధ్య ప్రాచ్యంలో ఈ దురాగతాలకు పాల్పడిన బాధ్యులు నరకయాతన అనుభవించాల్సి ఉంటుంది" అని ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా హమాస్‌ను పరోక్షంగా హెచ్చరించారు. బందీలను విడుదల చేయకుంటే చరిత్రలో ఇప్పటి వరకు చూడని పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, కాబట్టి వెంటనే వారిని విడుదల చేయాలని సూచించారు. అక్టోబర్ 7, 2023న ఇజ్రాయెల్‌పై మెరుపుదాడికి దిగిన హమాస్ చెలరేగిపోయింది. ఇజ్రాయెల్ భూభాగంపై హమాస్ మిలిటెంట్లు జరిపిన దాడిలో 1,208 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా 251 మందిని బందీలుగా పట్టుకున్నారు. వీరిలో చాలామంది ఇప్పటికే చనిపోయారు. 35 మంది సైనికులు సహా 97 మంది ఇంకా గాజాలోనే బందీలుగా ఉన్నారు. హమాస్ దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ జరుపుతున్న పోరులో గాజాలో ఇప్పటివరకు 44,429 మంది మరణించినట్టు ఐక్యరాజ్య సమితి పేర్కొంది.

# జిల్లాలపై జిగిబిగి... బాబు నెత్తిన భారం... !

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు సీఎం చంద్రబాబు ముందున్న కీలక విషయం. కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది వైసీపీ ప్రభుత్వం కాబట్టి.. వాటిని రద్దు చేసి పాత జిల్లాలు గానే కొనసాగించాలన్నది కూటమి నేతల డిమాండ్. ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యా ణ్.. కొత్త జిల్లాలపై ఆసక్తి చూపించడం లేదు. పైగా.. ఆయన ఎక్కడ మాట్లాడినా.. కూడా ఉమ్మడి జిల్లాలు అంటూ.. వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు కూటమి నాయకులు కూడా కొత్తవి వద్దని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు జిల్లాలపై ఏం చేయాలన్న విషయంపై పెద్ద ఎత్తునే తర్జన భర్జన పడుతు న్నారు. ఇప్పటి కిప్పుడు కొత్తవాటిని రద్దు చేస్తే.. మళ్లీ పెద్ద క్రతువును నెత్తిన వేసుకున్నట్టే అవుతుంది. అసెంబ్లీలో పెట్టి ఆమోదించుకుని. కేంద్రానికి పంపించి.. రాష్ట్రపతి ఆమోదం తెచ్చుకుని తర్వాత ప్రజల వద్దకు వెళ్లి. కొత్తవి ఎందుకు రద్దు చేస్తున్నామనే విషయాన్ని వివరించాలి. దీనిలో కొంత రాజకీ యం కూడా మిళితమై ఉంది కాబట్టి ఇది మరింత కష్టం. పోనీ.. కొత్తవాటినే కంటిన్యూ చేయాలంటే.. వీటిని వైసీపీ హయాంలో ఏర్పాటు చేశారు కాబట్టి.. తమకంటూ .. ఒక ముద్ర ఉండాలనేది టీడీపీ సహా కూటమి నేతలు కోరుతున్నారు. ఈ విషయాన్ని పక్కన పెట్టినా కొత్త జిల్లాల్లో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ భవనాలు.. ఇతరత్రా సౌకర్యాలు కల్పించాలి. ఇదే సమయంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడంతోనే ఐపీఎస్, ఐఏఎస్ వంటి అఖిల భారత సర్వీసు అధికారులు రాష్ట్రంలో పెరిగారు. వీరివల్ల ప్రభుత్వ పాలన సజావుగా సాగేందుకు అవకాశం ఏర్పడింది. ఇప్పుడు జిల్లాలను తీసేస్తే.. కేం ద్రం సదరు అధికారులను వెనక్కి తీసుకునే అవకాశంతో పాటు.. రాష్ట్ర ప్రభుత్వం కూడా.. 30 నుంచి 50 మంది అధికారులను వేర్వేరు విభాగాలకు సర్దు బాటు చేయాల్సి ఉంటుంది. ఇది కూడా ఇబ్బందే. మొత్తంగా చూస్తే..కొత్తవి కొనసాగించాలన్నా.. రద్దు చేయాలన్నా..చంద్రబాబుకు పెద్ద విషమ పరీక్షగానే మారుతుందని అంటున్నారు పరిశీలకులు. తాజాగా మంగళవారం నిర్వహించనున్న కేబినెట్ భేటీలో ఆయా అంశాలపై చర్చించనున్నారు. మరి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోచూడాలి.

### పులివెందుల కేంద్రంగా రేషన్ బియ్యం

# అక్రమ రవాణా జరుగుతోంది

మొదటి పేజి తరువాయి

**అమరావతి,:** ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి లేఖ రాశారు. పులివెందుల కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోందని లేఖలో ఆయన పేర్కొన్నారు. పులివెందుల... అనంతపురం జిల్లా సరిహద్దులలో ఉండడంతో అక్రమ రవాణాకు, బియ్యం నిల్వలకు వీలుగా ఉంటుందన్న కారణంతో స్మగ్లర్లు దీన్ని తమ స్థావరంగా మార్చుకున్నారని వివరించారు. 2019 నుంచి గత ప్రభుత్వ హయాంలో స్మగ్లింగ్ కు పాల్పడినవారే, ఇప్పుడు కూడా స్మగ్లింగ్ చేస్తున్నారని రాంగోపాల్ రెడ్డి వివరించారు. వేంపల్లి, ముదిగుబ్బ ప్రాంతానికి చెందిన వైసీపీ నేతలు ఈ అక్రమ రవాణాలో కీలకంగా ఉన్నారని చెప్పారు. ముదిగుబ్బకు చెందిన వైసీపీ నేత మిత్రమనాయుడు గత ఐదేళ్లుగా రేషన్ బియ్యం అక్రమ రవాణాలో కీలక పాత్ర పోషించాడని తెలిపారు. ఒక్క పులివెందుల నియోజకవర్గంలోనే ఈ స్మగ్లర్ల ఆదాయం నెలకు రూ.1 కోటి వరకు ఉందని తెలిపారు. అధికార యంత్రాంగం ఈ తంతును చూసీచూడనట్టు వదిలేస్తోందని, చిన్న చిన్న కేసులతో సరిపెడుతున్నారని వివరించారు. బియ్యం అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి నాదెండ్లను కోరారు. పులివెందుల నుంచి అనంతపురం జిల్లాకు ఉన్న సరిహద్దులో నిఘా పెంచాలని విజ్ఞప్తి చేశారు. పులివెందుల ప్రాంతంలోని రైస్ మిల్లులు, బియ్యం గోడౌన్లపై నిత్యం నిఘా ఉంచాలని, అక్రమ రవాణా గురించి తెలిసినా పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని రాంగోపాల్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు.

# సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంగా ఏక్‌నాథ్ షిండే...

మొదటి పేజి తరువాయి



ఫలితాలు వచ్చి పది రోజులు దాటింది. అయితే వివిధ కారణాలతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. మహాయుతి కూటమిలో చర్చలు కొలిక్కి వచ్చాయని, బీజేపీ సీనియర్ నేత ఫడ్నవీస్ ఎల్లుండి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని ఇంగ్లీష్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఏక్‌నాథ్ షిండే ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నట్టు కథనాలు వచ్చాయి. డిసెంబర్ 5న మహారాష్ట్ర కొత్త సీఎం ప్రమాణస్వీకారం చేస్తారని, ఇద్దరు ఉపముఖ్యమంత్రులు ఉంటారని ఆంగ్ల మీడియా కథనాల సారాంశం. ఏక్‌నాథ్ షిండేతో పాటు అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలుస్తోంది. బుధవారం నాడు బీజేపీ శాసనసభాపక్షం సమావేశమై కొత్త సీఎంను ఎన్నుకోనున్నారు. ఇదిలా ఉండగా, ఏక్‌నాథ్ షిండే కొన్నిరోజులుగా జ్వరం, గొంతునొప్పితో బాధపడుతున్నారు. ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో మంగళవారం నాడు ఆయనను ఆసుపత్రికి తీసుకెళ్లారు. షిండే థానేలోని ఓ ఆసుపత్రిలో చెకప్ చేయించుకున్నారు.

# ఇక ప్రజా పోరాటాలే..

మొదటి పేజి తరువాయి

పార్టీ బలోపేతం అంశంతో పాటుగా చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజాపోరాటం ఎలా చేయాలనే అంశంపైనా రేపటి సమావేశం ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. తాడేపల్లిలో నేడు జరగబోయే భేటీలో.. పార్టీ బలోపేతం, నిర్మాణంపై దృష్టి సారించడం చర్చించనున్నారు. అలాగే పార్టీ పరంగా కమిటీల ఏర్పాటు, వాటి భర్తీపై చర్చించే అవకాశం కనిపిస్తోంది. ఇక.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో.. రాబోయే రోజుల్లో పార్టీ తరపున నిర్వహించాల్సిన ప్రజా పోరాటాలపైన చర్చించనున్నట్లు భేటీలో సమాచారం. అలాగే ఒక ప్రణాళికను రూపొందించి.. ఎలా ముందుకు వెళ్లాలనేదానిపై వైఎస్ జగన్ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేయనున్నారు.

భేటీలో చర్చించబోయే ప్రధానాంశాలు

భారీగా కరెంటు ఛార్జీలు పెంచి ప్రజల నడ్డివిరుస్తోంది చంద్రబాబు సర్కార్.

ధాన్యం సేకరణ అంశంతో పాటు రైతులను దోచుకుంటున్న దళారులు

ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలపై చర్చ

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంపై కార్యాచరణ రూపకల్పన

ఈ భేటీకి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, జనరల్ సెక్రటరీలు, పార్టీ సెక్రటరీలకు ఆహ్వానం వెళ్లింది. ఇదిలా ఉంటే.. పార్టీ బలోపేతం కోసం సంక్రాంతి తర్వాత వైఎస్సార్‌సీపీ అధినేత క్షేత్రస్థాయి పర్యటన చేపనున్నట్లు ఇది వరకే ప్రకటించారు. ప్రతీ బుధ, గురు వారాల్లో పూర్తిగా కార్యకర్తలతోనే గడుపుతూ.. వాళ్ల నుంచి సలహాలు స్వీకరించనున్నట్లు ప్రకటించారాయన.

# ఏపీ కేబినెట్‌లో కీలక నిర్ణయాలు..

మొదటి పేజి తరువాయి

బ్యూరోక్రసీ ఆలస్యం కావడం వల్లే మంచి పథకం సద్వినియోగం కావట్లేదని ముఖ్యమంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ మోడ్‌లో పనిచేస్తే జలజీవన్ పథకం అద్భుత ఫలితాలు ఇస్తుందని మంత్రి నారా లోకేష్ వివరించారు. జేజేఎం ప్రతీ ఒక్కరికీ రీచ్ అయ్యే అతి పెద్ద ప్రాజెక్ట్ అని లోకేష్ తెలిపారు. పథకాలు సక్రమ వినియోగంపై అధికారులు దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు గట్టిగా చెప్పారు. అధికారులకు పనిపై కమిట్మెంట్ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. అధికారుల్లో అలసత్వం కనిపిస్తోందని మండిపడ్డారు. ఆయా శాఖల్లో కేంద్ర ప్రభుత్వం నిధులు ఉన్నాయని అధికారులు చెప్పాలి కదా అని నిలదీశారు. ఢిల్లీకి వెళ్తే అక్కడి అధికారులందరూ మీ బ్యూరోక్రసీ ఎక్కడుందని అడుగుతున్నారని అన్నారు. మంత్రులు కూడా బాధ్యత తీసుకోవాలని సూచించారు. మంత్రులు కూడా క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని.. ఇలా చేస్తే మంత్రులకు అవగాహన పెరుగుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పులివెందుల, ఉద్దానం, డోన్‌లో తాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. డిసెంబర్12తో కూటమి ప్రభుత్వం ఏర్పడి 6నెలలు పూర్తవుతుంది. ఎవరేం చేశారో సమగ్ర నివేదిక ఇస్తే స్ట్రీమ్ లైన్ చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. లిక్కర్, ఇసుక మాఫియాలను అరికట్టాం, చిన్న చిన్న సమస్యలు ఉన్నా పరిష్కరిస్తామని మాటిచ్చారు. రేషన్ మాఫియాను అరికడుతున్నాం, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ద్వారా రెవెన్యూ సమస్యలూ పరిష్కరిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. డిసెంబర్ 15వ తేదీన పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం జరపాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఐటీ, టెక్స్‌టైల్, మారీటైమ్ పాలసీలకు మంత్రివర్గం ఆమోదం తెలపింది.



పర్యాటక, స్పోర్ట్స్ పాలసీల్లో పలు సవరణలకు కూడా మంత్రివర్గం ఆమోదించింది.

ఆ మాఫియాలను అరికట్టాలి

"బియ్యం, భూ దురాక్రమణ మాఫియాలను అరికట్టాలి. కాకినాడ పోర్ట్‌ను వైసీపీ నేతలు బలవంతంగా లాక్కున్నారు. కాకినాడ సెజ్ కూడా లాగేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.4 వేల కోట్లు పైనే ఉంటుంది. దాని విలువ ఇంకా ఎక్కువ ఉంటుందనీ మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. 7 వేల ఎకరాలు మొత్తం లాగేసుకున్నారు. పోర్ట్ లాగేసుకుని 41 శాతం కేవీరావుకు ఇచ్చేసి 59 శాతం అరబిందో వాళ్లు లాగేసుకున్నారు. ఆస్తులను లాగసుకోవడం రాష్ట్రంలో కొత్త ట్రెండ్...ఇంతకు ముందు మనం ఎప్పుడూ చూడలేదు. జగన్ ప్రభుత్వంలో వ్యవస్థలను బాగా డ్యామేజ్ చేశారు. జగన్ తప్పులు చేసి ఆయనే అరుస్తున్నారు. ఐవీఆర్ఎస్ అభిప్రాయ సేకరణ కూడా చేస్తున్నాం. పథకాలు మీద అభిప్రాయ సేకరణ చేయిస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు.

# పెద్దల సభలో జెండా పాతడమే లక్ష్యం..

మొదటి పేజి తరువాయి

వైఎస్ఆర్సీపీ కి రాజీనామా చేసినా తిరిగి టీడీపీ నుంచి బీదా మస్తాన్ రావు, బీజేపీ నుంచి అర్ కృష్ణయ్యలు తిరిగి ఉపఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. బీదా మస్తాన్ రావు టీడీపీ తరపున, అర్ కృష్ణయ్య బీజేపీ తరపున అభ్యర్థిత్వం దక్కించుకున్నారు. వీరిద్దరికీ 2028 వరకు పదవీ కాలం ఉంది.

### టీడీపీ నుంచి బీదా మస్తాన్ రావు

బీద మస్తాన్ రావు తొలుత తెలుగుదేశం పార్టీ నుంచే రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. కావలి టీడీపీ ఎమ్మెల్యేగా కూడా పనిచేశా.రు చంద్రబాబుకి అత్యంత సన్నిహితమైన నేతగా కూడా ఎదిగారు. అయితే, 2019 ఎన్నికల్లో కావలి నుంచి ఓడిపోవడం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న కీలక నేత విజయ సాయిరెడ్డికి సన్నిహితుడు కావడంతో ఆయన విజ్ఞప్తి మేరకు 2022లో రాజ్యసభకు ఆ పార్టీ తరపున వెళ్లారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ఘన విజయం సాధించడంతో తిరిగి ఆయన తెలుగుదేశం గూటికి చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో తన రాజ్యసభ సభ్యత్వాన్ని పునరుద్ధరించాలని కోరడం, చంద్రబాబు అందుకు అంగీకరించడంతో తిరిగి తెలుగుదేశం పార్టీ తరపున రాజ్యసభకు వెళ్తున్నారు.

బీజేపీ నుంచి అర్. కృష్ణయ్య..!

బీసీ ఉద్యమ నేతగా ఉన్న ఆర్ కృష్ణయ్య ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభకు పంపించడం అప్పట్లో పెద్ద సంచలనమైంది. తెలంగాణకు చెందిన ఆర్.కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేయడంతో అనేక విశ్లేషణ జరిగాయి. అయితే బీసీ ఓట్ బ్యాంకు కోసం అప్పట్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆ నిర్ణయం తీసుకున్నట్టుగా కథనాలు వచ్చాయి. దాన్ని తగ్గట్టుగానే ఆర్ కృష్ణయ్య కూడా వైఎస్ఆర్సీపీ తరపున ఆంధ్ర ప్రదేశ్ లో విస్తృతంగా పర్యటించి బీసీలను పార్టీతో మమేకం అయ్యేటట్టు చేసే ప్రయత్నం చేశారు. కానీ 2024 ఎన్నికల్లో దారుణమైన పరాజం తర్వాత కూడా కృష్ణయ్య పార్టీ మారుతారని ఎవరు ఊహించలేదు. గతంలో తెలుగుదేశం బీజేపీ కూటమి తరపున తెలంగాణలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా కూడా బరిలోకి దిగి ఎల్బీనగర్ శాసనసభ్యులుగా ఎన్నికైన అర్. కృష్ణయ్య తర్వాత కాలంలో వైఎస్ఆర్సీపీ లు చేరడం, మళ్ళీ ఆ పార్టీకి, రాజ్యసభ కు రాజీనామా చేయడంపై రకరకాల కథనాలు వినిపించాయి. ఆశ్చర్యంగా బీజేపీ అర్. కృష్ణయ్యను పార్టీలో చేర్చుకుని తిరిగి రాజ్యసభకు పంపడం ద్వారా తెలుగు రాష్ట్రాల్లో బీసీ ఓట్లకు గాలం వేసే ప్రయత్నం చేస్తోందన్న విశ్లేషణలు సాగుతున్నాయి.

మోపిదేవి స్థానానికి సానా సతీష్..?

మోపిదేవి వెంకట రమణ రాజీనామాతో ఖాళీ అయిన స్థానం టీడీపీ నేత సానా సతీష్ కు దక్కే అవకాశముందని సమాచారం. 2026 వరకు రెండేళ్ల పాటు ఉండే పదవీ విషయంలో నిర్ణయంపై టీడీపీ కూటమి పార్టీల మధ్య చర్చలు జరుగుతున్నాయి. పార్టీలు అంతర్గతంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినప్పటికీ, చివరికి సానా సతీష్ పేరును ఖరారు చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

### పలువురి ప్రయత్నాలు

ఖాళీ అయిన రాజ్యసభ స్థానాల కోసం టీడీపీలో సీనియర్లు పలువురు అనేక ఆశలు పెట్టుకున్నారు. సీనియర్ల కోట నుంచి అయితే కంభంపాటి రామ్మోహన్ తోపాటు యనమల రామకృష్ణుడు, అశోక్ గజపతిరాజులకు కూడా ఇచ్చే అవకాశం ఉందంటూ కథనాలు వచ్చాయి. అదే సమయంలో గల్లా జయదేవ్ కు కూడా పదవి రావచ్చన్న ఊహగానాలు వచ్చాయి. జనసేన నుంచి నాగేంద్రబాబుకి ఒక స్థానాన్ని ఇస్తారని అన్నప్పటికీ పదవులపై తన పెద్దగా ఆసక్తి లేదంటూ స్వయంగానే ట్వీట్ చేయడంతో దానికి తెరపడింది. ఇలా అనేక మంది రాజ్యసభ కోసం ప్రయత్నించినప్పటికీ ముందస్తుగా చేసుకున్న ఒప్పందాల మేరకు తిరిగి బీదా మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్య తో పాటు కొత్తగా సానా సతీష్ కి ఈ అవకాశం కల్పిస్తున్నట్లు సమాచారం.

# హైడ్రా కూల్చివేతలు మళ్లీ స్టార్ట్.. టెన్షన్ టెన్షన్

మొదటి పేజి తరువాయి

ఇప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చివేసింది. 100 రోజుల్లో 120 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగింది. జీహెచ్ఎంసీతో పాటు 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల్లో హైడ్రా దూకుడు మామూలుగా లేదు. హీరో నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో దేశవ్యాప్తంగా హైడ్రా పేరు మారుమోగిపోయింది.

అల్మాస్‌గూడలో హైడ్రా కూల్చివేతలు

బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడలో ఇవాళ(మంగళవారం) హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. అల్మస్‌గూడాలో కబ్జాకు గురైన పార్కును హైడ్రా అధికారులు కాపాడారు. పిల్లల ఆట పరికరాలను తొలగించి ఆ స్థలం తనదంటూ ఓ వ్యక్తి కంటైనర్ ఏర్పాటు చేయడంతో స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్థానికంగా లేఅవుట్లను పరిశీలించి.. పార్కు స్థలంగా హైడ్రా అధికారులు గుర్తించారు. కంటైనర్ తొలగించి పార్కు స్థలాన్ని కాలనీవాసులకు హైడ్రా అధికారులు అప్పగించారు.

తీవ్ర వ్యతిరేకత రావడంతో..

అయితే.. హైడ్రా కూల్చివేతలపై ప్రజలు హడలెత్తిపోయారు. ఎప్పుడు ఎవరి ఇంటిని కూల్చివేస్తారో అని భయాందోళనలో గడిపారు ప్రజలు. హైడ్రా కూల్చివేతలపై పలు చోట్ల తీవ్రమైన వ్యతిరేకత కూడా వచ్చింది. పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించగా.. హైడ్రా చట్టబద్ధతపై కోర్టు కూడా ప్రశ్నించింది. జీవో 99పై స్టే ఇవ్వాలంటూ అనేక మంది హైకోర్టులో పిటిషన్లు వేశారు. ఈ క్రమంలో హైడ్రాకు ఎదురవుతున్న ఆటంకాలు తొలగిస్తూ ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ రూపకల్పన చేసింది. ఈ ఆర్డినెన్స్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు.

ఏకధాటిగా కూల్చివేతలు..

నగరంలోని కూకట్‌పల్లి, అమీన్‌పూర్ మునిసిపాలిటీలోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. కూకట్‌పల్లి శాంతినగర్‌లోని నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో, కిష్టారెడ్డిపేటలోని ఎకరంపైగా, పటేల్‌గూడలోని మూడు ఎకరాలకుపైగా విస్తీర్ణంలోని నిర్మాణాలను కూల్చివేసింది. మూడు ప్రాంతాల్లోని 8ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆక్రమణలు, భవనాలు తొలగించింది హైడ్రా. ఈ సమయంలో హైడ్రాపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. తమ సామాన్లను కూడా తీసుకునే సమయం ఇవ్వకుండా నిర్మాణాలు నేలమట్టం చేశారని బాధితులు లబోదిబోమన్నారు. అప్పులు చేసి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే తాము హైడ్రా చర్యతో రూ.లక్షల్లో నష్టపోయి రోడ్డున పడ్డాయని ఆవేదన చెందారు. అలాగే అమీన్ పూర్‌లో హైడ్రా బిగ్ ఆపరేషన్‌ను నిర్వహించింది. పగలు రాత్రి కూల్చివేతలు చేపట్టింది. దాదాపు17 గంటలపాటు హైడ్రా నాన్ స్టాప్ కూల్చివేతలు చేపట్టింది. ఓ హాస్పిటల్, రెండు అపార్ట్ మెంట్లు కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. పటేల్ గుడాలో 16 విల్లాలను కూల్చివేసింది.

పూర్తిస్థాయిలో బాధ్యతలు...

ఇటీవల ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ బాధ్యతలను పూర్తిస్థాయిలో హైడ్రాకు అప్పగిస్తూ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రేటర్ పరిధిలోని అక్రమ కట్టడాలన్నీ కూల్చివేసే పవర్ హైడ్రాకు ఇచ్చింది. ఈ మేరకు జీవో నెంబర్ 199ను ప్రభుత్వం విడుదల చేసింది. జీహెచ్ఎంసీ చట్టంలో పలుమార్పులు చేసింది. జీహెచ్ఎంసీ చట్టంలో మున్సిపల్ శాఖలో 374 బీ ప్రత్యేక సెక్షన్ చేర్చింది. దీంతో బల్దియాతో పాటు 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల పరిధిలో హైడ్రా దూకుడు పెంచనుంది. ఇక నుంచి జీహెచ్ఎంసీ పరిధిలో ప్రభుత్వ ఆస్తులను పరిరక్షిస్తారు. అక్రమ కట్టడాలకు నోటీసులు జారీ నుంచి కూల్చివేతల వరకు అన్నీ హైడ్రా చేయనుంది.

హైడ్రాకు జీహెచ్ఎంసీ అధికారుల బదిలీ..

తాజాగా ప్రభుత్వ అనుమతితో కట్టిన నిర్మాణాలను కూల్చమని హైడ్రా స్పష్టం చేసింది. అలాగే జీహెచ్ఎంసీ పరిధిలోని పలు అధికారాలను హైడ్రాకు బదలాయిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ ఉత్తర్వులు (జీవో-191) జారీ చేసింది. జీవో 191తో హైడ్రా కు ప్రభుత్వం ఫుల్ పవర్స్ ఇచ్చేసింది. జీహెచ్ఎంసీ చట్టంలోని 374 బీ అధికారులను హైడ్రాకు బదలాయిస్తూ తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీ-1955 చట్టంలోని సెక్షన్ 374-బీ ప్రకారం చెరువులు, పార్కులు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, రోడ్లు, డ్రైన్‌ల పరిరక్షించాల్సి ఉంటుంది. ఈ అధికారాలను హైడ్రాకు బదిలీ చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం.. మంత్రివర్గ ఆమోదంతో ఆర్డినెన్సు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపింది. దీనిని ఆమోదిస్తూ ఈ నెల 3వ తేదీన గవర్నర్.. గెజిట్ విడుదల చేశారు. ఈ మేరకు తాజాగా పురపాలక శాఖ జీవో 191ను జారీ చేసింది. ఆర్డినెన్స్, జీవో జారీతో హైడ్రా చర్యలకు సంబంధించి న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని అధికార వర్గాలు చెబుతున్నాయి. దీంతో పాటు సిటీలో వరద ముంపు సమస్య పరిష్కారం, ట్రాఫిక్ నియంత్రణ, చెట్ల సంరక్షణపైనా హైడ్రా ఫోకస్ చేయనుంది.

# రేవంత్‌రెడ్డి ఏడాది పాలనే మోసం, దగా..

మొదటి పేజి తరువాయి

సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని పంజాగుట్ట పోలీసులకు చక్రధర్ ఫిర్యాదు చేశారు. దీంతో హరీష్ రావుతో పాటు టాస్క్ ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసుతో పాటు మరికొన్ని తప్పుడు కేసులు నమోదు చేసినా భయపడనని సీఎం రేవంత్‌రెడ్డికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా హరీష్‌రావు తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

దేవుళ్లను సైతం దగా చేశావ్..

"నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడం. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు అని అన్నందుకు యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్ లో తప్పుడు కేసు పెట్టించావు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగంబజార్ పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించావు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో నా మీద సంబంధం లేని కేసు పెట్టించావు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసు ఒకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించావు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించావు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపను. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగను" అని హరీష్‌రావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

నీ అన్యాయాలను నిలదీస్తా..

"నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపను. మిస్టర్ రేవంత్ రెడ్డి.. అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీమీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావు" అని హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

రేవంత్‌రెడ్డి ఏడాది పాలనే మోసం, దగా..

మోసం, దగా, వంచనకు రేవంత్‌రెడ్డి ఏడాది పాలనే నిలువెత్తు నిదర్శనమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అధికారం కోసం ప్రజల్ని మోసగించడం ఆయన నైజమని ఆరోపించారు. ఫిరాయింపులు, దబాయింపులు, బుకాయింపులతోనే కాంగ్రెస్ ఏడాది పాలన సాగిందని ధ్వజమెత్తారు. గతంలో మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలన్న రేవంత్‌రెడ్డి.. సీఎం అయ్యాక, ఉన్న రైతుబంధునే ఇవ్వడం లేదని విమర్శించారు.

చార్జిషీట్ పెడతా..

కౌలు రైతులకూ ఇస్తామని సీఎం ఓవైపు చెబుతుండగా.. మరోవైపు వ్యవసాయ శాఖ మంత్రి మాత్రం రైతు భరోసా డబ్బులపై రైతు, కౌలు రైతు మాట్లాడుకోవాలని చెబుతున్నారని, ఇదెక్కడి విడ్డూరమని అన్నారు. రేవంత్ అరాచక, బుకాయింపు పాలనపై తెలంగాణ ప్రజల ముందు చార్జిషీట్ పెడతానని హరీశ్ చెప్పారు. కాంగ్రెస్ సర్కారు పాలనా వైఫల్యం, మోసాలను ఈ నెల 7న ప్రజలకు పూర్తిస్థాయిలో వివరిస్తానని తెలిపారు. శిలా ఫలకాలపై సీఎం పేరు ఉండొద్దన్న రేవంత్.. ఇప్పుడు ఏకంగా ఫొటోనే వేయించు కుంటున్నారని ఆరోపించారు.

# ఏపీని వెంటాడుతున్న మరో అల్పపీడనం... మరికొన్ని రోజులు వర్షాలే!

**అమరావతి,:** ఫెయింజల్ తుఫాన్ తీరం దాటినా దాని ప్రభావం మాత్రం ఆంధ్రప్రదేశ్ పై కొనసాగుతూనే ఉంది. శనివారం సాయంత్రం తుఫాన్ తీరం దాటింది. అయితే, రాష్ట్రంలో మంగళవారం కూడా పలుచోట్ల వర్షం కురిసింది. ఒంగోలు, చిత్తూరు, గుంటూరు జిల్లాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. రోడ్లు జలమయంగా మారి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఒంగోలులో బస్టాండ్ కూడలి, కర్నూల్ రోడ్డులో భారీగా వర్షపునీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇక, చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వాగుల ఉధృతి పెరిగింది. మద్దెలవంక వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో దేవళంపేట - వెదురుకుప్పం ప్రధాన రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. బాపట్ల జిల్లాలోనూ పలు ప్రాంతాలు జలమయంగా మారాయి. మరోవైపు, ఫెయింజల్ తుఫాన్ ప్రభావం తగ్గిందనుకునే లోపే వాతావరణ శాఖ ఏపీకి మరో హెచ్చరిక జారీ చేసింది. ఈ నెల 9 నుంచి 16వ తేదీ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేసింది. తమిళనాడును ఆనుకుని ఏర్పడే ఈ అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారితే దక్షిణ కోస్తా జిల్లాలపై ప్రభావం ఎక్కువగా పడుతుందని చెప్పింది. పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు కురుస్తుండడం, ఐఎండీ హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## వలిగొండలో ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి

## ఉద్యమకారులను అమరులను గుర్తించకుంటే పతనం తప్పదు

ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్



వలిగొండ మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలను సైతం రాష్ట్రం సాధన కోసం అర్పించిన తెలంగాణ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి వర్ధంతి కార్యక్రమాన్ని వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక పోరాటాలతోటి బలిదానాలతోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే నేటి వరకు ఉద్యమకారులను గుర్తించిన పాపాన పోలేదని ఆ పాపం ఊరికే పోదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు,తల్లి కడుపు కోత ఏ విధంగా ఉంటదో ఆ తల్లులకు తెలుసని అలాంటి బిడ్డలు రాష్ట్ర కోసం అనేకమంది బలిదానాలు చేసి అనేక మంది ఉద్యమకారులు జైలు జీవితాలను గడిపి పోలీసుల లాఠీ దెబ్బలు తిని,అనేక త్యాగాలతోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే గత ప్రభుత్వం ఉద్యమకారుల ఊసే తీయలేదని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం సంతోషించామని కానీ ప్రస్తుత ప్రభుత్వమైన ఉద్యమకారులను గుర్తించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కళ్లెం లక్ష్మారెడ్డి బత్తిని రవీందర్ బచ్చుశ్రీనివాస్,మైసొల్ల రమేష్ పాతకోట నరేష్ కి పబ్బు స్వామి మల్ల వెంకటేశం దండ మల్లికార్జున్ పసునూరి లింగస్వామి ఐటి పాముల పుష్ప రాంసింగ, మారగోనినరసింహ గౌడ్ శ్రీనివాసచారి మునికుంట్ల అశోక్ ఎల్లంకి పాండు తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమ పోరాట యోధుడు శ్రీకాంత్ చారి

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల (శుభోదయం న్యూస్): మలిదశ ఉద్యమ పోరాట యోధుడు శ్రీకాంత్ చారి అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కొనియాడారు. మంగళవారం శ్రీకాంత్ చారి వర్ధంతి పురస్కరించుకొని గుమ్మడిదల మండల కేంద్రంలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో స్థానిక పార్టీ నాయకులతో కలిసి శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం జోరుగా సాగుతున్న సమయంలో ఆనాటి సమైకాంధ్ర పాలకులు ఉద్యమకారులను తీవ్రంగా అణచివేస్తున్న సమయంలో తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని కొనియాడారు. బిఆర్ఎస్ నాయకులు దేవేందర్ రెడ్డి, ఉద్యమకారుడు మంద భాస్కర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్, చిరుమని శ్రీనివాస్, నల్తూరు యాదగిరి, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన

## ఉద్యమకారుడు శ్రీకాంత చారి: నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మబలిదానంతో ఊపిరులుది ఉద్యమం ఎగిసేలా చేసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నాగాలు చేస్తున్న తరుణంలో తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని కొనియాడారు. ఆనాడు ఆ మహనీయుడు ఆత్మబలిదానంతో తెలంగాణ సమాజమంతా ఉవ్వెత్తున ముందుకు కదలి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఉద్యమకారుల కుటుంబాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందన్నారు.

## జిన్నారం మండల కేంద్రంలోని బిజెపి బైక్ ర్యాలీ



జిన్నారం: (శుభోదయం న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సర వైఫల్యాలను ఎండగడుతూ జిన్నారం మండలం కేంద్రంలో బిజెపి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం అసెంబ్లీ ఇంచార్జ్ సీనియర్ నాయకులు కురుపల్లి నర్సింగ్ రావు జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి 6.గ్యారంటీల పేరుతో ఎన్నో అబద్ధాలను ప్రచారం చేసి నేడు అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలోతొక్కి అన్ని వర్గాలను మోసం చేసిందని కాంగ్రెస్ వైఫల్యాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించడం కోసమే బీజేపీ బైక్ ర్యాలీ మరియు బహిరంగసభలకు శ్రీకారం చుట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వి రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు ఎం రాజు, వై వెంకటేష్ సీనియర్ నాయకులు, నల్లగండ్ల అశోక్ కుమార్, ఏం మహేష్ కోశాధికారి, సిహెచ్ వెంకటేష్, రమణ సింగ్, లడ్డు,ప్రవీణ్, రాము, కే సాయి, భవాని సింగ్,జి లక్ష్మణ్, నవీన్, గణేష్, దేవుని గారి రాములు, రాళ్లకత్వ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అమిన్ పూర్ మరియు పటాన్చెరులో బిజెపి బైక్ ర్యాలీ



పటాన్చెరు (శుభోదయం న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క సంవత్సరం వైఫల్యాలను ఎండగడుతూ ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో అమీన్పూర్ మండలంలో బిజెపి బైక్ ర్యాలీ నిర్వహించు కోని అలాగే పటాన్చెరు అసెంబ్లీ హెడ్ కొటర్లో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి మరియు రాష్ట్ర నాయకులు ఆదెలి రవీందర్, ఎడ్ల రమేష్, అందూరు నర్సింగరావు, మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్



అధికారంలోకి రావడానికి 6.గ్యారంటీల పేరుతో ఎన్నో అబద్ధాలను ప్రచారం చేసి నేడు అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలోతొక్కి అన్ని వర్గాలను మోసం చేసిందని అన్నారు కాంగ్రెస్ వైఫల్యాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించడం కోసమే బీజేపీ బైక్ ర్యాలీ మరియు బహిరంగసభలకు శ్రీకారం చుట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్, మండల సెక్రెటరీ నల్లగొని రాజ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, జయ బాలరాజ్ ,మండల యువమోర్చా అధ్యక్షులు వెంకటేష్ ,మండల యువమోర్చా ప్రధాన కార్యదర్శి ఈర్ల లీఖిల్ ముదిరాజ్ ,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆంజనేయులు ,మండల బీసీ మోర్చా అధ్యక్షులు బాల మురళి, కృష్ణ గౌడ్, భూత్ అధ్యక్షులు రాములు, నాగేంద్రబాబు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షమానికి

## పెద్దపీట ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా

దివ్యాంగులకు పరికరాలు పంపిణీ



పటాన్చెరు: (శుభోదయం న్యూస్) : దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం, ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్చెరు సర్కిల్ పరిధిలోని 3 డివిజన్లకు సంబంధించిన 225 మంది దివ్యాంగులకు 17



లక్షల 97 వేల రూపాయలతో కొనుగోలు చేసిన వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు, చేతి కర్రలు, ట్రై సైకిళ్లను స్థానిక ప్రజాప్రతినితో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శారీరక లోపాలను అధిగమించి నేడు దివ్యాంగుల సైతం అన్ని రంగాల్లో దూసుకొని వెళ్తున్నారని తెలిపారు. ఆత్మవిశ్వాసానికి ప్రతీక దివ్యంగులని అన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. గతంలో 400 మంది దివ్యాంగులకు నాలుగు కోట్ల రూపాయల సొంత నిధులతో ద్విచక్ర వాహనాలను అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సిఐ వినాయక్ రెడ్డి, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న

## ఎస్సీ కార్పొరేషన్ నిధులను విడుదల చేయాలి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి – చిప్పకుర్తి శ్రీనివాస్ (శుభోదయం న్యూస్): మందమర్రి మండలం ఎంపీడీవో గారికి ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల అధ్యక్షుడు ఆసంపల్లి శివ కుమార్, పట్టణ అధ్యక్షుడు చిలుముల రాజు కుమార్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం గ్రామాల్లో వున్నా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2020-21 సంవత్సరం నుండి మంజూరు అయిన లబ్ధిదారులకు పెండింగ్లో వున్నా ఎస్సీ కార్పొరేషన్ నిధులను విడుదల చేపించాలి ఉపాధి కొరకు అప్లై చేసుకున్న నిరుద్యోగ యువతి యువకులు అప్లై చేసుకున్న పెండింగ్లో వున్నా నిధులు ఇంకా విడుదల చేయకపోవడం వలన దళిత యువకులు కార్పొరేషన్ నిధుల కోసం వేచి చూస్తున్నారు ఇప్పటికే చాలా ఆలస్యమైంది కావున ఎస్సీ కార్పొరేషన్ నిధులను విడుదల చేపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి వారిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చలి కిషోర్, ఆసంపల్లి అఖిల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 5000 వే ల ఆర్థిక సాయం

## మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగారెడ్డి భార్య పోచమ్మ అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స అనంతరం నిన్నటి రోజున స్వగ్రామానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మంగళవారం రోజున అన్నసాగర్ గ్రామానికి వెళ్ళి గంగారెడ్డి భార్య పోచమ్మ ను పరామర్శించి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఆయనతో పాటు ఎల్లారెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షుడు కిరణ్, మాజీ ఎంపీటీసీ గురుప్రతాప్, అశోక్ రెడ్డి, రాజి రెడ్డి, కాశీరామ్, గ్రామ యూత్ అధ్యక్షుడు మహేష్, ఉపాధ్యక్షులు భీమయ్య, మల్లయ్య, వెంకటరమణ, హైమద్, సాయగౌడ్, బాలయ్య, రాజశేఖర్, సంజీవులు, మహేందర్, లక్ష్మీనారాయణ, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## సమావేశాన్ని విజయవంతం చేద్దాం

## గౌడ సంఘం మాజీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్) :ఈనెల 6 న కౌడిపల్లి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించనున్నారని పాపన్నపేట గౌడ సంఘం మాజీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇట్టి సమావేశంలో గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం చర్చించనున్నారని,సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు. గౌడ సంఘం పెద్దలు,సభ్యులు ఇట్టి సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గోదావరిఖని ఎన్టీపీసీ "బజార్ బంద్" సక్సెస్

## చిరు వ్యాపారులకు అండగా బి.ఆర్.ఎస్ పార్టీ

రామగుండం మాజీ ఎమ్మెల్యే

బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) చిరు వ్యాపారులకు న్యాయం జరుగాలనీ వారికి ప్రత్యామ్నాయం చూపాలనీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారి పిలుపు మేరకు మంగళవారం ఎన్టీపీసీ గోదావరిఖని బజారు బంద్ వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. బి.ఆర్.ఎస్ పార్టీ ఎన్టీపీసీ గోదావరిఖని బజార్ బంద్ సక్సెస్ అయ్యింది. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారి నేతృత్వంలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు బైకులపై వ్యాపార కుడళ్లో తిరుగుతూ బంద్ కు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు మాట్లాడుతూ... నిర్బంధ పాలన సాగుతుంది ప్రజల భయాందోళనలో బతుకుతున్నారు. అభివృద్ధి సుందరీకరణ పేరుతో 50 ఎళ్లుగా ఉంటున్న చిరువ్యారుల



దుకణాలు నిరంకుశంగా కుల్చి వేస్తున్నారన్నారు. గాంధీ మార్కెట్ ఎన్టీపీసి చిరువ్యాపారుల దుకణాలు కులగోట్టారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారేంటీలు రైతు భరోసా రైతు రుణమాఫీ 4 వేలు ఫించన్ పెంపు మహిళలు 2500 రూపాయలు తదితర హామిలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మెసం చేసిందని కాంగ్రెస్ ప్రజ వంచనను నిరసిస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపడుతున్నమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎందుకు విజయ్షెత్సవ సంబురాలు జరుపుకుంటూన్నరో ప్రజలకు తెలుపాలని... ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయకుండా వంచించినందుకా... మహిళలు 25 వందలు ఇవ్వనందుకు సంబురాలు జరుపుకుంటున్నారా... వృద్దులకు 4000 వేలు ఫించన్ ఇవ్వనందుకా సంబురాలు జరుపుకునేదని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో నాయకులు నారాయణదాసు మారుతి అచ్చె వేణు చల్లా రవీందర్ రెడ్డి బోడ్డుపల్లి శ్రీనివాస్ సట్టు శ్రీనివాస్ బొబ్బలి సతీష్ ఆర్శనపల్లి శ్రీనివాస్ జక్కుల తిరుపతి కుడుదుల శ్రీనివాస్ జడ్సన్ సారయ్య కొడి రామకృష్ణ వెంకన్న ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా

## అధ్యక్షునిగా బచ్చల రజనీకాంత్ మాదిగ నియామకం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు గౌరవ శ్రీ ఉసూరుపాటి బ్రహ్మయ్య మాదిగ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ పునర్మానంలో భాగంగా జాతీయ కమిటీ నిర్ణయం మేరకు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మాతంగి ఓదెలు మాదిగ గారి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా గోదావరిఖని ప్రాంతానికి చెందిన బచ్చల రజనీకాంత్ మాదిగను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది గత 15 సంవత్సరాలుగా మాదిగల పోరాటంలో మాదిగ విద్యార్థి సమైక్య వివిధ హెూదాల్లో పనిచేసిన గుర్తించి జిల్లాలోని మాదిగలను ఏకం చేసి వర్గీకరణ అమలు చేయించుకుంటూ మాదిగలను ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చేయడానికి వర్గీకరణను చట్టబద్ధత తీసుకోవడం కోసం పార్లమెంట్లో బిల్లు కోసం జరిగే పోరాటంలో జిల్లాను ముందు వరసలో ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది... సామాజిక ఉద్యమ నమస్కారాలతో.. మాతంగి ఓదెలు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ (తెలంగాణ)నాపై నమ్మకం ఉంచి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా నియమించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు గౌరవ శ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ గారికి కృతజ్ఞతలు మాతంగి ఓదెలు మాదిగ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## ఉత్తరాంధ్ర ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్- (శుభోదయం న్యూస్):ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర సాధన సమితి కన్వీనర్ వేమిరెడ్డి లక్ష్మం నాయుడు మాట్లాడుతూ.ఈ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతం ఉత్తరాంధ్ర అటువంటి ఈ ఉత్తరాంధ్రను పాలకులు ద్రోహం చేస్తున్నారు ఇప్పటికే విద్య వైద్యం మరియు సాగునీటి రంగాల్లో బాగా వెనుకబడి ఉన్నది పారిశ్రామికంగా ఎంతో వెనుకబడి ఉన్నది ఆనాడు గౌరవనీయులు మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఈ ప్రాంత అభివృద్ధికి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పేరుతో పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభించారు అతను అకాల మరణంతో ఈ ప్రాజెక్టుకు అవాంత రాలు వస్తున్నాయి ఈ పోలవరం ప్రాజెక్టు పూర్తయితే విశాఖపట్నం కు త్రాగునీరు అటు పైనే పరిశ్రమలకు తగినంత నీరు అందుబాటులోకి వస్తుంది మరియు ఉమ్మడి మూడు జిల్లాల రైతులకు సమృద్ధిగా సాగునీరు వస్తుంది అటువంటి ప్రాజెక్టును తర్వాత వచ్చిన తెలుగుదేశం పాలకులు సక్రమముగా పనులు జరిపించడం లేదు గతంలో 45.72 మీటర్లకు గాను ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వం 41.15 మీటర్లకు కుదించడానికి ప్రయత్నాలు జరుగుచున్నవి అందువలన నీటి నిల్వ తగ్గిపోతుంది అదే జరిగితే ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీవ్ర అన్యాయము చేసినవారు అవుతారు కాబట్టి ఇటువంటి విధానాలు కట్టి పెట్టి గతంలో నిర్ణయించిన ప్రకారం 45.7.2 మీటర్లు గా కొనసాగించాలని ఉత్తరాంధ్ర సాధన సమితి కన్వీనర్ వేమిరెడ్డి లక్ష్మీ నాయుడు డిమాండ్ చేయుచున్నారు నోట్ గత టిడిపి ప్రభుత్వ హయాములో పోలవరం ప్రాజెక్టు లో కాపర్ డాం నిర్మించకుండా డయాఫ్రమ్ వాలు నిర్మించారు దానితో గోదావరికి వచ్చిన వరదల్లో అది కొట్టుకుపోయినది మరల తిరిగి పునర్ నిర్మించడానికి అదనంగా 2000 కోట్లు రూపాయలు ఖర్చు అవుతుందని నిపుణులు చెప్పారు అదే కాకుండా మూడు లేక నాలుగు సంవత్సరాలు పాటు కాలం వృధా అయినది ఇటువంటి అవగాహన లేకపోవడం ఇటువంటి నష్టాలు జరుగుచున్నవి

## గ్రామంలో పల్లె పండగలో మంజూరైన పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో రవికుమార్





విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన శ్రీనివాస్ - (శుభోదయం న్యూస్): ఈరోజు బొబ్బిలి మండలంలో జగన్నాధపురం సచివాలయ పరిధిలో కృష్ణాపురం గ్రామంలో పల్లె పండుగలో మంజూరైన కల్వర్టు , డ్రెయిన్ కం సిసి రోడ్డు పరిశీలిస్తున్న స్థానిక ఎంపీడీవో. వారి వెంట స్థానిక సర్పంచి పంచాయతీ కార్యదర్శి సింహాచలం ఇంజనీరింగ్ అసిస్టెంట్ సునీల్ పాల్గొన్నారు.

## పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పేట్లు - గ్లాసులు పంపిణీ



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు సాంత్వనా సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సింగరాయకొండ కరేటివారి వీధిలోని అంగన్ వాడికేంద్రం నందు మాజీ రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి 84వ పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు ప్లేట్లు-గ్లాసులు పంపిణీ చేశారు.ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతూ భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ సేవలు ఎనలేనివి. న్యాయవాదుల వృత్తికే వన్నె తెచ్చిన ఆయన సేవల్ని భారతవని గుర్తించుకోవాలని కోరారు. సాంత్వనా సేవా సమితి డైరెక్టర్ రావినూతన జయకుమార్ మాట్లాడుతూ సమాజంలో ఎంతో పేరు తెచ్చుకున్న హరినారాయణ లాంటి వాళ్ళు భవిష్యత్తులో మరిన్ని సేవలు చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అంగన్ వాడి టీచర్ ఎ.నాగమణెమ్మ, హెల్పర్ శంషాద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ముఖ్యఅతిథిగా రామగుండం సబ్ రిజిస్ట్రార్ తిరుపతి నాయక్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) రామగుండం భవిత సెంటర్ నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను నిర్వహించారు. ప్రత్యేక అవసరాల గల పిల్లల కోసం భవిత సెంటర్ లను సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. భవిత సెంటర్ నందు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కావలసిన తర్ఫీదును ఇవ్వడం జరుగుతుంది. రామగుండం భవిత సెంటర్ నందు 20 మంది పిల్లలు ఉన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటల పోటీలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా రామగుండం సబ్ రిజిస్ట్రార్ తిరుపతి నాయక్ గారు, ఎంఈఓ చంద్రయ్య, మరియు తబిత ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్రనాయక్ హాజరై విద్యార్థులకు బహుమతులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఐ ఈ ఆర్ పిలు శ్రీనివాస్, సునీత, ఆయా సుజాత, ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది, సి ఆర్ పి గౌస్, సి సి ఓ క్రాంతి కుమార్, ఓ ఎస్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుటలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

### ప్రజా పాలన విజయోత్సవ వేడుకల పేరుతో ప్రభుత్వ ఖజానాకి గండి

### భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంటు కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,((శుభోదయం న్యూస్ ): దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్కు హఠావో ఇస్ దేశ్కో బచావో నినాదంతో అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతున్నరుఈ తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీకి హటావో ఇస్ తెలంగాణ రాష్ట్ర కి బచావో అనే నినాదంతో తెలంగాణ ప్రజలందరూ రాబోయే రోజులలో కాంగ్రెస్ ను భూస్థాపితం చేయడానికి సిద్ధంగా ఉన్నారు ప్రజా పాలన విజయోత్సవ సభల పేరిట ప్రజాదనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించారని విజయోత్సవ సభలు జరుపుకుంటారుహైడ్రా పేరిట పేద ప్రజల ఇండ్లను కూలగొడుతూ ఈ రాష్ట్రాన్ని స్మశానంగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేతగాని మరొకసారి అర్థమైంది కూలగొట్టడం తెలిసినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్మించడం చేతకాదని అక్రమ నిర్మాణాల నాల పేరిట పేద ప్రజలను ఇండ్లను కూలబడుతూ చేతగాని చేవచనం ఈ కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నందుకు జరుపుకుంటున్నారా ఈ విజయోత్సవం ప్రజాపాలన సభలను అని భారతీయ జనతా పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నాం లిరైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా చేయలేదని జరుపుకుంటారారైతులందరికీ రైతు బ రైతులందరికీ రైతు భరోసా పేరిట 15,000 ఎకరానికి ఇస్తామని మాకు చేతకాలేదని ఈ విజయోత్సవ సభలు జరుపుకుంటున్నారా 6 గ్యారంటీల పేరిట ఎలక్షన్ల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చడం మావల్ల కాదు అందుకే తెలంగాణ ప్రజలారా మమ్మల్ని క్షమించండి మరొకసారి ఈ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయద్దు అని తెలియజేయడానికి జరుపుకుంటున్నారా 6 గ్యారంటీలు 66 తప్పుడు హామీలు ఇచ్చి ఈ తెలంగాణ రాష్ట్రంలో మేము అధికారంలోకి రావడం జరిగింది. వాటిని నెరవేర్చడంలో మేము విఫలమయ్యాము దయచేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకండి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు అన్యాయమే జరుగుతుందని తెలియజేయడానికి జరుపుకుంటున్నారా ఈ విజయోత్సవ సభలు నిరుద్యోగ యువతకు ప్రత్యేక నిరుద్యోగ భృతి ఇస్తానని ఈయకుండా మోసం చేసినందుకు జరుపుకుంటున్నారా ఈ ప్రజా విజయోత్సవ సభలు నిజంగా కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పి మరొకసారి ఈ విధంగా తప్పుడు హామీలు ఇయ్యమని ముక్కు నేలకు రాసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా పాలన సాగించాలి భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం ప్రజాపాలన విజయోత్సవ సభల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం అని భారతీయ జనతా పార్టీ పక్షాన మేము ఈ ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ కి హటావో దేశ్ కి బచావో అనే నినాదంతో ఈ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పూర్తిగా క్షీణిస్తున్న సందర్భంలో కర్ణాటక కావచ్చు తెలంగాణ రాష్ట్రంలో కావచ్చు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న ఈ కాంగ్రెస్కు రాబోయే ఎలక్షన్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజలు మరొకసారి కాంగ్రెస్కు ఓటు వేయకుండా బుద్ధి చెప్తారు రాబోయేది తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సర్కారే అందుకు ప్రజలందరూ ఈ తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారాణి భారతీయ జనతా పార్టీ పక్షాన తెలియజేస్తున్నాం.

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి గారిచే ప్రకటన చేయించాలి



రామగుండం మండలం రిపోర్టర్-తిరు,((శుభోదయం న్యూస్ ):కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని దశాబ్ద కాలంగా పోరాటం చేస్తున్న నేటికీ వేతనాలు పెరగలేదు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి నేటికీ సంవత్సరం గడుస్తుంది ఈ తరుణంలో రేపు ముఖ్యమంత్రి గారు పెద్దపల్లి జిల్లాకు వస్తున్న సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి ద్వారా వేతనాలు పెంచుతున్నట్టు ప్రకటించాలని గౌరవ ఎమ్మెల్యే శ్రీ మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారికి 15 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది దానికి గౌరవ ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి నేనిచ్చినటువంటి వాగ్దానాన్ని తప్పకుండా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు అందుకు సిఐటియు ధన్యవాదాలు తెలియజేస్తూ తప్పకుండా రేపు ముఖ్యమంత్రి గారు ప్రకటించే విధంగా చేస్తే బాగుంటుందని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో (సిఐటియు) సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం .రాష్ట్ర కమిటీ సభ్యులు ఉల్లి మొగిలి ,అర్జీ టు అధ్యక్షులు ,ఏ భూమయ్య డివిజన్ ఉపాధ్యక్షులు ఏ రామన్న ,కే లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈ బైక్ ర్యాలీ నర్సాపూర్ బిజెపి ఇన్చార్జ్ రఘువీరారెడ్డి



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో హను మాద్రి బాలా గౌడ్ శుభోదయం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనిక్కి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సంబరాలు జరుపుకోవడం ఏంటని బిజెపి పార్టీ నర్సాపూర్ ఇన్చార్జి రఘువీరా రెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఉమ్మడి వెల్దుర్తి లోని మాసాయిపేట వెల్దుర్తి మండల లోని బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలతో బైక్ ర్యాలీ ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 6 గ్యారంటీలని ఏ ఒక్కటి పూర్తి చేయలేదు సంబరాలు జరుపుకోవడం ఎందుకని అయిన విమర్శించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులను వాడుకోవడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏం లేదన్నారు. హైడ్రా పేరుతో పేద ప్రజల బతుకులను రోడ్డుపాలు చేశారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన వాటిలో ప్రజలకు అనుమతిస్తే బాగుండేదని ఇండ్లు లేని నిరుపేదలు ఎంతోమంది గూడు లేక చల్లటి చలిలో మగ్గుతున్నారని వారికి ఇండ్లు చేయాలని తెలిపారు. నేడు అన్ని మండలాల నుండి బిజెపి పార్టీ తరపున బైక్ ర్యాలీలతో నర్సాపూర్ కు చేరుకొని నర్సాపూర్లో పెద్ద భారీ బైక్ ర్యాలీ చేపట్టనున్నామన్నారు. మేం చేసే ఈ నిరసన ర్యాలీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్నామని అన్నారు.

## దివంగత నేత బాబు రాజేంద్రప్రసాద్ కు ఘన నివాళి అర్పించిన మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్!



టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- స్వాతంత్ర్య సమరయోధులు భారతదేశ మొదటి రాష్ట్రపతి దివంగత నేత బాబు రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా మాజీ మంత్రి వైఎస్ఆర్ సీపి కొండపి నియోజకవర్గ ఇంచార్జ్ మరియు (పిఏసి) సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొనడం జరిగింది.

## విద్యుత్ ఛార్జీల రూపంలో పేదలపై అదనపు ఆర్థిక భారం వేయటం అన్యాయం! - వైసిపి రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి సయ్యద్ గౌస్ మొహిద్దిన్ ధ్వజం!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- విద్యుత్ చార్జీల రూపంలో పేదలపై అదనపు భారం వేయడం అన్యాయమని వైసిపి రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి సయ్యద్ గౌస్ మొహిద్దిన్ మంగళవారం ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిత్య సరుకులు పరిస్థితి సామాన్యుని జీవితం అస్తవ్యస్తమైనదని దానికి తోడు విద్యుత్ ఛార్జీల ప్రభావం మరింత ప్రజా జీవన ఆర్థిక పరిస్థితులను కృంగదీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు వర్షాభావం ప్రభావం ఎంతో ఉందని ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవాల్సింది పోయి కూటమి సర్కార్ ప్రజలపై అదనపు ఆర్థిక భారం మోపడం అన్యాయం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి తప్పుడు నిర్ణయాలు తక్షణమే బేషరత్తుగా ఉపసంహరించుకోవాలని మొహిద్దిన్ డిమాండ్ చేయడం జరిగింది. లేదంటే ఉద్యమానికి వైసీపీ సిద్ధమన్నారు.

# పల్నాడు ఉత్సవాలలో రసవత్తమైన పోరు కోడిపోరు

### బ్రహ్మనాయుడు కోడి చిట్టిమల్లును చేతబూనిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి

### నాయకురాలు నాగమ్మ శివంగిడేగను చేతబూనిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల. రాము

### కోడిపోరులో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ప్రభుత్వం చీఫ్ విప్ జి. వి ఆంజనేయులు, పలువురు ఎమ్మెల్యేలు





పల్నాడు, (శుభోదయం న్యూస్): పల్నాడు వీరరాధనోత్సవాల్లో



భాగంగా నాలుగో రోజైన కోడిపోరు రసవత్తరంగా ముగిసింది.. కోడి పందాలు రాష్ట్రాల్లోని పలువురు ఎమ్మెల్యేలు పాల్గొని కోడి పుంజ్లు తిలకించారు. ముందుగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు బ్రహ్మానాయుడు వర్గం కలిగి నిలబడగా పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్,



గుడివాడ ఎమ్మెల్యే వేనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ నాగమ్మ వర్గం వైపు పాల్గొని ఇరువురు పోటాపోటీగా కోడిపందాలు వేయటంతో కోడిపోరు రసవత్తరంగా సాగింది.ఏకంగా రాష్ట్రంలోని పలువురు ఎమ్మెల్యేలు పాల్గొని కోడిపందాలు వేయటంతో ప్రజలు, ఉత్సవాలకు వచ్చిన భక్తులు సైతం భారీగా పాల్గొని తిలకించారు. పౌరుషానికి ప్రతీక కారంపూడి వీరాచార ఉత్సవాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి అన్నారు. అలనాటి పల్నాటి చరిత్ర లో చేపట్టిన కోడిపోరు ఘట్టాన్ని ఉత్సవాలలో నాలుగవ రోజు వీర్ల దేవాలయ ప్రాంగణంలో కోడిపందేలను నిర్వహించారు. మాచర్ల రాజ్యాం తరపున పల్నాటి బ్రహ్మనాయుడి చిట్టిమల్లు ను ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి చేతబూనారు.గురజాల రాజ్యాం తరపున నాయకురాలు నాగమ్మ పందెపు కోడి శివంగి డేగను గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల.రాము చేతబట్టుకొని సాంప్రదాయ ప్రకారం కోడిపందెలను నిర్వహించారు. పందెంలో బ్రహ్మనాయుడు కోడి (చిట్టిమల్లు) రెండు సార్లు విజయం సాధిస్తుంది మూడవ సారి ఎవరు గెలిస్తే వారు రాజ్యాం వదిలి వెళ్లాలని అలనాడు బ్రహ్మనాయుడు ని నాయకురాలు నాగమ్మ రెచ్చగొడుతుంది దింతో మూడవ సారి కోడిపందెలకు పల్నాటి బ్రహ్మనాయుడు సిద్ధం అవుతాడు.ఈ మేరకు నాయకురాలు నాగమ్మ కుట్రలు కుతంత్రాలతో, నాగమ్మ కోడి అయిన శివంగి డేగ విజయాన్ని సాధిస్తుంది.దింతో బ్రహ్మనాయుడు రాజ్యాన్ని వదిలి అరణ్యవాసానికి వెళ్లినట్లు చరిత్ర చెపుతుంది.ఈ కోడిపందెలు ఎంతో రసవత్తంగా కొనసాగాయి. కోడిపోరు కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జి. వి ఆంజనేయులు, పెదకూరపాడు శాసనసభ్యులు బాష్యం. ప్రవీణ్, పెడన ఎమ్మెల్యే కాగిత. కృష్ణప్రసాద్, పామూరు ఎమ్మెల్యే వర్ల. కుమార్ రాజా, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నాసిర్



అహ్మద్, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన. మల్లికార్జునరావు ముఖ్యఅతిథులుగా పాల్గొని కోడిపందెలను విక్షించి పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వినుకొండ శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ జి. వి ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాటి చరిత్ర చిహ్నాలను కాపాడుకొని పల్నాటి చరిత్రను దేశం నలుమూలలకు విస్తరింపచేసే విధంగా కృషి చేయవలసిన బాధ్యత పల్నాడు ప్రాంత ప్రజలపై ఉందని అయన అన్నారు.సుమరు 900 సంవత్సరాలు గా పల్నాటి వీరాచార ఉత్సవాలు నిరాటకంగా కొనసాగుతున్నాయని వీరాచారవంతులు వారి ఆచారాన్ని పోగొట్టుకోకుండా సాంప్రదయబద్ధంగా ఉత్సవాలు కొనసాగిస్తున్నారని అయన అన్నారు.

# రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు

## తోటి ఆర్మీ ఉద్యోగిని పరామర్శించిన ఆర్మీ జవాన్లు...



దోమ, మండల రిపోర్టర్ - విజయ్ (శుభోదయం న్యూస్):వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామానికి చెందిన ఆర్మీ మడుగు తిరుపతయ్య భార్య ఇటీవలే అనారోగ్యం కారణంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న 2015 బ్యాచ్ ఆర్మీ జవాన్లు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి పిల్లలకు 22,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మడుగు నర్సిములు, చంద్రయ్య, జి. సతీష్, జి.శ్రీనివాస్, జె. అంజి, జె. రమేష్, కె. కృష్ణ, ఇడిగి భీమయ్య గౌడ్, తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి పడి పూజలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల....



దోమ, మండల రిపోర్టర్ - విజయ్ (శుభోదయం న్యూస్):దోమ మండలం బడేంపల్లి గ్రామం మాజీ ఉప సర్పంచ్ బుగ్గప్ప ఇంట్లో మంగళవారం జరిగిన అయ్యప్ప స్వామి పడి పూజ లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమం లో దోమ మండల సర్పంచ్ ల సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి, సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,బడేంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ దామోదర్ రెడ్డి,యుత్ లీడర్ కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులకు అండగా ఉంటా... పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి....



దోమ, మండల రిపోర్టర్ - విజయ్ (శుభోదయం న్యూస్): దోమ మండల కేంద్రనీకి అనుసంధానమైన ఉదన్ రావు పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ మైనోద్దీన్ హైదరాబాద్ నగరంలోని వెల్ నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు.చికిత్సకు గురైన విషయం తెలుసుకొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి స్థానిక నాయకులతో వారి ఇంటికి వెళ్లి మైనోద్దీన్ ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకొని మనోధైర్యం కల్పిస్తూ మాజీ ఎమ్మెల్యే భరోసానిచ్చాడు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చేర్మెన్ ప్రభాకర్ రెడ్డి,దోమ మండల మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య,దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి,పార్టీ యూత్ అధ్యక్షులు మచ్చేందర్ రెడ్డి,నాయకులు నరేందర్ రెడ్డి, ఫకీర్ మైనొద్దీన్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తానన్న ఎమ్మెల్యే హామీ నిలబెట్టుకోవాలి తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నాకు దిగిన రైతులు



జిన్నారం, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ఒకవెయ్యి రెండు సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో సుమారు మూడు ఎకరాల భూమిని ప్రైవేటు వెంచర్ కోసం కుట్ర చేస్తున్నారని గ్రామస్తులు నాయకులు ఆరోపించారు. గత పది సంవత్సరాల్లో అధికారంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే గుడెం మైపాల్ రెడ్డి పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇస్తానన్న హామీని నెరవేర్చాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పది సంవత్సరాలల్లో అధికారంలో ఉండి నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి న్యాయం చేయకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పేదలకు అన్యాయం చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రియల్ వ్యాపారులకు బడా నాయకులకు ప్రభుత్వ భూములను అప్పజెప్పారని విమర్శించారు. మండల కేంద్రంలోని ఒకటో సర్వే నెంబర్లు హెచ్ఎండి ఇండస్ట్రియల్ పార్క్ అంటూ బలవంతంగా రైతుల వద్ద నుంచి భూమిని లాక్కున్నారని విమర్శించారు. పేదలకు ఇచ్చిన హామీ మరిచి ఎమ్మెల్యే కాలేజీ విద్యార్థులను అడ్డం పెట్టుకొని ప్రైవేట్ వెంచర్ కోసం మూడెకరాల ప్రభుత్వ స్థలాన్ని అప్పనంగా అప్పచెప్పే పన్నాగం పన్నారని విమర్శించారు. ఇదే సర్వే నంబర్ లో మిగిలి ఉన్న భూముల్లో నిరుపేద ప్రజలకు ఇళ్ల స్థలాల కేటాయించాలని డిమాండ్ చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు ప్రస్తుతం అధికార పార్టీలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఇంత జరుగుతున్న ప్రజల పక్షాన నిలబడకపోవడం వెనుక ఆంతర్యం ఏంటి అని ప్రశ్నించారు. నిరుపేద ప్రజలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని తాసిల్దార్ బిక్షపతి కి వినతిపత్రం అందజేశారు. రహదారిని ఎట్టి పరిస్థితుల్లో నిర్మించవద్దని తాసిల్దార్ కు వివరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్,రాజి రెడ్డి,బండి మహేందర్, దుబ్బాక మహేష్ యాదవ్, రాజిరెడ్డి, భారీ సంఖ్యలో మహిళలు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో



వలిగొండ, మండల రిపోర్టర్ - వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మచ్చవాతారంలో ఉన్నలక్ష్మీనరసింహస్వామి అవతారం ఉన్న ఏకైక దేవాలయం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రజాపాలన, ప్రజావిజయోత్సవాలు పురస్కరించుకుని ప్రజాసంరక్షణార్థం మంగళవారము రోజ ఉదయం10:00 గంటల నుండి ఆలయంలో ప్రత్యేకపూజలు,నరసింహ హెూమాలు , స్వామివారికి కళ్యాణమహెూత్సవముపల్లకి సేవ,వివిధ పూజా కార్యక్రమాలు అలాగే సాయంత్రం 5.00 గంటల నుండి శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణ,లలిత సహస్రనామ పారాయణాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి,ఆలయ కార్య నిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు,అర్చకులు సాములు,ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) గత పాలకుల నిర్లక్ష్యంతో చీకట్లు నిండిన రామగుండం నగరంలో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్ లతో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తి కావస్తున్న నేపధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో మంగళ వారం అర్బన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బొందల గడ్డగా మారిన రామగుండం నగరానికి పునర్వైభవం తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో ప్రారంభం




కానున్న 3 %శ% 800 మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ తో పాటు స్వశక్తి మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ లను కూడా ఏర్పాటు చేయించనున్నట్లు తెలిపారు. సుమారు 30 వేల కోట్లతో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్ లు ఏర్పాటు చేయించి 40 వేల మందికి స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. పాడు పడిన క్వార్టర్ లను తొలగించి షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించి తక్కువ అద్దెతో చిరువ్యాపారులకు ఇప్పించే ప్రయత్నం చేస్తుంటే గిట్టని వారు రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. రోడ్ల విస్తరణలో ఏ ఒక్క పేద వాడికి నష్టం జరగదని అన్నారు. రామగుండం లోని స్వశక్తి మహిళలను బడావ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దడానికి బ్యాంకర్ల సహకారంతో సబ్సిడీ రుణాలు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు.స్వశక్తి మహిళలకు ప్రమాద బీమా , ఋణ భీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏడాది పాలనలో తమ ప్రభుత్వం హామీ ఇచ్చిన గృహ జ్యోతి , మహా లక్ష్మీ వంటి ఆరు గ్యారంటీలతో పాటు ఋణ మాఫీ , సన్న వరికి బోనస్ , , 835 కోట్ల సి ఎం రిలీఫ్ ఫండ్ ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు , అభివృద్ధి పనులు అమలు చేస్తున్నదని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు భారీ ఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ రామగుండం నగరంలో ఈ ఒక్క ఏడాది లోనే మునుపెన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందని అన్నారు. శాసన సభ్యుడిగా ఎం . ఎస్ . రాజ్ ఠాకూర్ ఎన్నికైన వెంటనే సుమారు రూ 250 కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడంతో నగరంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ఎం ఎల్ ఎ చొరవతో నర్సింగ్ కళాశాల ప్రారంభం అయిందని అన్నారు. ఏడాది పాలన పూర్తయిన సంధర్భంగా బుధవారం పెద్దపల్లిలో నిర్వహించే ముఖ్యమంత్రి సభకు భారీ ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలపాలని కోరారు. ఈ సంధర్భంగా స్వశక్తి సంఘాలకు స్త్రీ నిధి ద్వారా మంజూరైన ఒక కోటి రూపాయలు , బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ 4 .10 కోట్ల రూపాయల విలువైన చెక్కులను ను ఎం ఎల్ ఎ చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. మహిళా సమాఖ్యలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవడానికి 45 టాబ్ లను అందజేశారు. పద్నాలుగు మంది ఉత్తమ పారిశుధ్య కార్మికులకు శాలువా కప్పి జ్ఞాపిక ప్రదానం చేశారు. పారిశుధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ కిట్ లను పంపిణీ చేశారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని పట్టణ ఆరోగ్య కేంద్రాలు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , బస్తీ దవాఖాన ల వైద్యులు , సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహి%శీ%చి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ముగ్గుల పోటీలలో భాగంగా మహిళలు వేసిన రంగవల్లులు అలరించాయి. తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటా పాట ఆకట్టుకుంది . మెప్మా స్వశక్తి మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. . పలువురు స్వశక్తి మహిళలు వివిధ స్టాళ్లలో తాము తయారు చేసిన తినుబండారాలు , తయారు చేసిన వస్తువులతో ప్రదర్శన నిర్వహించారు. ఎం ఎల్ ఎల్ , మేయర్ అన్ని స్టాల్ లను సందర్శించి వారిని అభినందించారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ నగర పాలక సంస్థ భోజన వసతి కల్పించింది . ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , కొలిపాక సుజాత , బాల రాజ్ కుమార్ నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పొన్నం లక్ష్మణ్ , గణముక్కుల తిరుపతి , మెప్మా డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ సతీష్ బాబు , స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ దుర్గా ప్రసాద్ , మేనేజర్ రాజారావు నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు , ఎగ్జామినర్ సంతోష్ కుమార్ , ఎస్ ఇ శివానంద్ , డి ఇ లు హన్మంతు నాయక్ , జమీల్ , ఎ ఇ మీర్ , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం , సునీల్ రాథోడ్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా టి ఎం సి ఊర్మిళ , సి ఓ లు , ఆర్ పి లు , మహిళా సమాఖ్యలు , స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు , నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల పిల్లలకు షూ ఇప్పిస్తానని హామీ ఇచ్చిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ కుడుముల సత్యనారాయణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ): ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల లోని 67 మంది పిల్లలకు ఎంఈఓ, హెచ్ఎం పిల్లలకు బూట్లు (షూ) అడగడం ద్వార గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు ప్రాథమిక పాఠశాలలో ని పిల్లలందరికీ మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తన సొంత డబ్బులతో బూట్లు (షూ) ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.పిల్లలతో మాట్లాడుతూ బాగా చదువుకోవాలని నేటి బాలలే రేపటి పౌరులు అని తెలియజేస్తూ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని తెలియజేయడం జరిగింది.ఆయనతో పాటు ఎల్లారెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షుడు కిరణ్, మాజీ ఎంపీటీసీ గురుప్రతాప్, అశోక్ రెడ్డి, కాశీరామ్, గ్రామ యూత్ ఉపాధ్యక్షుడు మహేష్, ఉపాధ్యక్షులు భీమయ్య, మల్లయ్య, వెంకటరమణ, హైమద్, సాయగౌడ్, బాలయ్య, రాజశేఖర్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన జిల్లా సలహాదారుడు లింగమయ్య



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):- యెల్లారెడ్డి పట్టణం నందు వెనుకబడిన తరగతుల, డిగ్రీ బాలికల కళాశాల వసతి గృహంలో ఎచ్ డబ్ల్యూ ఓ స్వప్న అధ్యక్షతన మేరకు నేడు కామారెడ్డి జిల్లా సమాచార హక్కుచట్టం (2005) ఎంఏ సలీమ్ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఆదేశాల మేరకు , వెనుకబడిన తరగతుల, డిగ్రీ బాలికల కళాశాల వసతి గృహంలో సమాచార హక్కు చట్టం పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సమాచార హక్కుచట్ట జిల్లా సలహాదారుడు లింగమయ్య మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది బ్రాహ్మాస్త్రం, వజ్రాయుధం లాంటిదని ప్రభుత్వ కార్యాలయనుండి మనకు కావసిన సమాచారం పొందడం మన హక్కు,అని, ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షు సాయికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయలలో సమాచార హక్కు చట్ట 2005 బోర్డులు ఏర్పాటు చేయాలనీ, ప్రభుత్వ కార్యాలల్లో పారదర్శకత, జవాబుదారితనం ఉండాలని అన్నారు, తదితరులు విద్యార్తులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ముఖ్య అనుచరుడు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ మండలం లోని మంబాజీపేట్ గ్రామంలో ఎంపి యుపి స్కూల్ లోని విద్యార్థులకు ఉపాధ్యాయుల కొరత ఉందని తెలుసుకొని గత ఐదు నెలలుగా ఒక వి.వి ని నియమించి ప్రతి నెల వేతనం అందిస్తున్న లింగంపేట్ మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ బుర్ర రామకృష్ణ గౌడ్, హరినాథ్ శర్మ, జనార్దన్ గౌడ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవము సందర్బముగా... బొబ్బిలి గవర్నమెంట్ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన, శ్రీనివాస్, (శుభోదయం న్యూస్):డిసెంబర్:3: ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ ఛైర్మన్ గారైన గోనుగుంట్ల కోటేశ్వరరావు సూచనలతో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన



ఆదేశాలమేరకు ఈ రోజు బొబ్బిలి గవర్నమెంట్ నందు రోగులకి పండ్లు బ్రెడ్ పాలు పంచడం జరిగింది. ముఖ్య అతిదిగా హాజరైన తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు రాంబర్కి శరత్. చేతుల మీదగా ఈ కార్యక్రమం జరిగింది. మరియు" డాక్టర్," రాజా రమేష్. తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల కార్యదర్శి చీమల రాంబాబు మరియు కొందరు దివ్యాంగుల సమక్షములో రోగులకు పండ్ల పంపిణీ చేయడము జరిగింది ఈ కార్యక్రమంలో. టీ.హరిబాబు, టీ. శ్రీనివాసరావు, డి.దుర్గాప్రసాద్, బి. త్రినాధ, బి. బాలరాజు, జి.భాస్కరరావు, డి. పాపారావు, కే. జగదీశ్ పలువురు యీ యొక్క కార్యక్రమమునకు హాజరయ్యారు.

## వెలసిన క్రిస్మస్ నక్షత్రాలు



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు ( శుభోదయం న్యూస్) : డిసెంబర్ నెల వచ్చిందంటేనే క్రిస్మస్ పండుగ వచ్చేసినట్లే. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఏసుప్రభువు భువిపై జన్మించారనే సూచికగా క్రైస్తవ సోదరులు తమ గృహాలపై స్టార్ లను ఏర్పాటు చేస్తారు. క్రైస్తవులు అందరూ ఇంటికి ఆకర్షణీయమైన స్టార్స్ అమర్చి క్రిస్మస్ పండుగను ఆహ్వానిస్తారు. దేవుడు ఉన్నాడని అంతా నమ్ముతారు. కానీ క్రిస్మస్ తో దేవుడు 'నేను నిజంగానే ఉన్నాను' అంటూ మానవాళికి రుజువులిస్తూ ఈ లోకానికి రక్షకునిగా అవనిపై ఉదయించాడు. శాంతి, ప్రేమ, క్షమాపణ, పరస్పర గౌరవాలు ఆరంభమైన మానవాళి ఆత్మీయ ప్రయాణానికి తొలి అడుగు క్రిస్మస్. నీవలే నీ పొరుగు వాడిని ప్రేమించు అన్న అద్భుతమైన ప్రేమ సూత్రాన్ని ఇచ్చిన ఏసుక్రీస్తు మానవాళిని ప్రేమించి ఈ లోకానికి రావడం ద్వారా ప్రేమ సామ్రాజ్యానికి పునాది వేసిన శుభదినం క్రిస్మస్. క్రీస్తు పుట్టుకకు నక్షత్రాన్ని సూచికగా పరిగణిస్తారు. నక్షత్ర దర్శనాన్ని బట్టి దేవుని కుమారుడు భువిపై జన్మించాడని విశ్వసిస్తారు. అందుకని క్రీస్తు జననానికి గుర్తుగా క్రైస్తవులు తమ ఇళ్ల ముందు విద్యుత్ దీపాలతో వెలుగులు విరజిమ్మే నక్షత్రాలను వ్రేలాడదీస్తారు. కావుననే శుభకరమైన క్రీస్తు ఆగమనాన్ని కాంక్షిస్తూ క్రిస్మస్ నక్షత్రాలను క్రైస్తవ మందిరాలు, చర్చిల వద్ద, క్రైస్తవ గృహాల యందు రకరకాల విద్యుత్ దీప కాంతులతో ప్రకాశించేలా ఏర్పాటు చేసి భక్తిభావం చాటుకుంటారు.

## పంటలు సాగు చేసిన ప్రతి రైతు
## ఈ పంట నమోదు చేసుకోవాలి అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి







సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): మండలంలోని, పొన్నవోలు,గ్రామం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు, రబీలో పంటల సాగు చేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు ఈ సందర్భంగా మండల అగ్రికల్చర్ ఈవో రమేష్ రెడ్డి. మంగళవారంమాట్లాడుతూ, పంటల బీమా ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం ఉత్పత్తులకొనుగోలు తదితర ప్రభుత్వ ప్రయోజనాలు రైతులు పొందాలంటే తప్పనిసరిగా ఈ పంట నమోదు ఉండాలని,పంట నమోదు తర్వాత రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు లాగిన్ నందు సాగు ధ్రువీకరణ జనరేట్ అవుతుందని రైతులు ఈ విషయాన్ని గమనించాలని వ్యవసాయ శాఖ అమలు పలుస్తున్న పథకాలపై తెలియజేసి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు ప్రేమ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రశాంతత వాతావరణం ఉండాలి
## అసాంఘిక కార్య క లాపాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవు



సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో మంగళవారం కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లో ప్రశాంతత వాతావరణ ఉండాలని కక్షపూర్వత గొడవలకు పాల్పడి సాంఘిక కార్యక్రమాలు చేపడితే కఠినమైన చర్యలు తప్పవని ఆయన అన్నారు మాచుపల్లి, దేగనవారిపల్లి,నే క నా పురం తదితర గ్రామాల్లో పూర్తిస్థాయి నిఘా వేసి ఉంచామని ఎటువంటి గొడవలు దిగిన చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సై చిరంజీవి స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆచరణలో తూతుమంత్రంగా
## వికలాంగుల దినోత్సవం చీమకుర్తి కృష్ణ చైతన్య
### ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం యువజన అధ్యక్షులు



బాపట్ల, (శుభోదయం న్యూస్) డిసెంబర్ 3 : రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడంతో వికలాంగులు మరింత వివక్షకు గురవుతున్నారు దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు, రాజ్యాంగం అమల్లోకి వచ్చి 73 సంవత్సరాలు పూర్తయ్యాయి. రాజ్యాంగంలో పేర్కొన్న స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం వంటివి వికలాంగులకు అందని ద్రాక్షగానే మిగులుతున్నాయి. ఆర్టికల్ 14 నుంచి 19 వరకు సమాజంలోని పౌరులందరు సమానమేనని ఎలాంటి వివక్ష ఉండరాదని పేర్కొంది. కానీ ఇవేవీ వికలాంగులకు దక్కడం లేదు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, 2017 ఇంటర్ హెల్త్‌కేర్, నేషనల్ ట్రస్ట్, అటిజం యాక్ట్ ఐక్యరాజ్యసమితి హక్కుల ఒప్పందం వంటి అనేక చట్టాలను అమలు చేయాలనే చిత్తశుద్ధి కనిపించడం లేదువికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడడం కోసం 1992లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో వివకలాంగుల దినోత్సవం మొదలయింది. 1998 నుండి ప్రతి సంవత్సరం వికలాంగులకు సంబంధించిన ఒక అంశంతో అన్ని దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి. కానీ ఆచరణలో తూతుమంత్రంగా దినోత్సవం జరపడం వికలాంగుల హక్కుల గురించి అందాల్సిన ఫలాల గురించి ఊకదంపుడు ఉపన్యాసం ఇవ్వడం ఆ తర్వాత మర్చిపోవడం అనేది ఒక ఆనవాయితీగా వస్తుంది. ఇక రాజకీయ పార్టీలు వికలాంగుల విభాగం ఏర్పాటు చేసుకోవడం, అధికారంలోకి వచ్చిన పార్టీలో వికలాంగుల విభాగానికి చెందిన వారికి ఒక నామినేటెడ్ వికలాంగుల చైర్మన్ పోస్ట్ ఇవ్వడంతో చేతులు దులుపుకుంటున్నాయివికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు అందించడం ద్వారా వారి రాజకీయ ప్రాతినిధ్యంతో అవకాశాలని పెంచుకోవచ్చు. భారత రాజ్యాంగం వికలాంగులకు సమాన హక్కులు అవకాశాలను కల్పించడానికి అనేక చట్టాలు విధానాలు రూపొందించింది. కానీ అవి అమలు కాకపోవడానికి కారణం వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడమే అని చెప్పనవసరం లేదు వికలాంగులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం వల్ల వారి హక్కులు అవసరాలు సమస్యలపై స్టానిక సంస్థలు నుంచి చట్ట సభల వరకు గళమెత్తి ప్రశ్నించడానికి పోరాడటానికి తోడ్పడుతుంది విద్య, ఉపాధి సామాజిక ఆర్థిక ఆత్మగౌరవ అసమానతలపై ప్రశ్నించి వాటిని సాధించుకోవడానికి రాజకీయ రిజర్వేషన్లు అనేది ఎంతైనా అవసరం ఉంది.



### లింగసముద్రం ఎంపీయుపి స్కూల్ లో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



లింగసముద్రం మండలం రిపోర్ట్ కె సురేష్ (శుభోదయం న్యూస్ ): లింగసముద్రంప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను మండల కేంద్రమైన లింగసముద్రంలోని భవిత కేంద్రంలో ఐఆర్టీలు సుప్రియ, శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లింగసముద్రం ఎంఈఓ 2 యం వి శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేక శిక్షణ కోసం భవిత కేంద్రాల ద్వారా తగిన విద్యాభ్యాసం అందజేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో లింగసముద్రం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎమ్.సుధాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## వి ఆర్ కోట - పశుగణనను పరిశీలిస్తున్న డిడి
## పశుగరణ వేగవంతం చేయాలి



లింగసముద్రం మండలం రిపోర్ట్ కె సురేష్ (శుభోదయం న్యూస్ ): లింగసముద్రం మండలంలోని వి.ఆర్. కోట,అన్నేబోయినపల్లి, చిన్నపవని గ్రామాలలో జరుగుతున్న 21వ జాతీయ పశుగణనను కందుకూరు పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ శ్రీధర్ రావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగసముద్రం మండలం లో నియమించిన 7 గురు ఏనుమిరేటర్లు ఫిబ్రవరి 28 లోపు మండలంలో ఉన్న 9506 గృహలలో పశు గణన చేయాలని చెప్పారు. పశు గణన చేసే సమయంలో సమాచారాన్ని స్పష్టంగా నమోదు చేయాలని ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా చేయాలని సూచించారు. మండలం లో ఉన్న 35702 గొర్రెలు,4517 మేకలకు ఉచితంగా పారుడు వ్యాధి నిరోధక టీకాలు డిసెంబర్ 31 లోపు వేయాలని పశుసంవర్ధక శాఖ వైద్యులను సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విఆర్ కోట పశు వైద్యధికారి డాక్టర్ వై. శ్రీకాంత్,పశుగణ సహాయకులు సి హెచ్.మహేంద్ర,పశు సంవర్ధక సహాయకులు జె.ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు చేస్తున్న
## వ్యవసాయ శాఖ సహాయకురాలు రేణుక



లింగసముద్రం మండలం రిపోర్ట్ కె సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రంపెంట్రాల సచివాలయం పరిధిలో ఈ క్రాప్ నమోదు వేగవంతంగా జరుగుతుంది. సచివాలయం పరిధిలోని పెంట్రాల,చీమలపెంట, రాళ్లపాడు గ్రామాల్లో ఈ పంట నమోదు చేసేందుకు పొలాల్లోకి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకొని నమోదు చేస్తున్నారు. పెంట్రాల సచివాలయం వ్యవసాయ శాఖ సహాయకురాలు రేణుక రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమ కాలువ పరిధిలో వరి సాగు చేస్తున్న రైతులకు ఈ పంట నమోస్తున్నారు.ఇంకా మిగిలి ఉన్న రైతులందరూ కూడా వెంటనే ఈ పంట చేసుకోవాలని ఆమె చెప్పారు.ఈ పంట నమోదు కాకపోతే పంట నష్టపోయినప్పుడు ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం రాదని దీనిని రైతులు గుర్తుపెట్టుకుని వెంటనే సచివాలయం పరిధిలో పైరు సాగు చేసుకున్న వారందరూ ఈ పంట చేయించుకోవాలని చెప్పారు.

## గురుకుల పాఠశాలను
## ఆకస్మికంగా తనిఖీ చేసిన సాంఘిక సంక్షేమశాఖ మంత్రి



బిట్రగుంట,(శుభోదయం న్యూస్) : బోగోలు మండల కేంద్రంలో జాతీయ రహదారికిఆనుకునిఉన్నఅంబేద్కర్ గురుకుల పాఠశాలను మంగళవారం రాష్ట్రసాంఘికసంక్షేమశాఖమంత్రిడోలా శ్రీబాలవీరాంజ నేయస్వామిఆకస్మికంగాతనిఖీచేశాడు. వసతి గృహంలోమరుగుదొడ్లనిర్వహణపారిశుధ్యం పట్లశ్రద్ధచూపాలని పాఠశాలప్రిన్సిపాల్ పద్మావతికి సూచించాడు. వసతిగృహంలో పిల్లలకు కల్పిస్తున్న వసతుల విషయమై పిల్లలను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ఉన్న నీటి గుంటను పూడ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు రాష్ట్రంలోని190గురుకులాలలో కేవలం75కుమాత్రమే ఇంటర్మీడియట్ విద్యార్థులకు వసతికల్పించవలసిఉందన్నారు. త్వరలోవాటినికూడాపూర్తి చేస్తామని, గురుకులాల మరమ్మతులకు 190 కోట్లు మంజూరుచేస్తేవాటిలో ఒకకావలి నియోజకవర్గానికే 60లక్షలు మంజూరుచేశామన్నారు. విద్యార్థులభద్రత, సంక్షేమంపట్ల ప్రభుత్వంకృతనిశ్చయంతో ఉందని,విద్యార్థులకుచదువుకు కావలసినఅన్నివసతులను ప్రభుత్వంసమకూరుస్తుందని పిల్లలుబాగాచదువుకొనిచదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకుమంచి పేరుతీసుకురావాలన్నారు. ఇటీవలసింగరాయకొండలో నగదుబహుమతిపొందిన విద్యార్థినినిఆయన అభినందించాడు. పై కార్యక్రమంలోఆయనవెంట మండల తెలుగుదేశంపార్టీఅధ్యక్షుడు మాలేపాటినాగేశ్వరరావు,లేల్లపల్లి సుధీర్, కోదూరువెంకటేశ్వర్లురెడ్డి పార్టీనాయకులు,కావలిసిఐపాపారావు, యసై భోజ్యా, పాఠశాల సిబ్బందితదితరులుఉన్నారు.



## నేడే చౌడేశ్వరి అమ్మవారి నవ జ్యోతుల ఉత్సవం
## ప్రతి సంవత్సరం వైభవంగా జరుపుకుంటున్న తోగటవీర క్షత్రియులు




యాడికి డిసెంబర్ 03 మండల రిపోర్టర్-బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని సంత మార్కెట్ లో ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఘనంగా జ్యోతుల ఉత్సవాల పూజలు ప్రారంభించడం జరిగింది. ప్రతి సంవత్సరం కార్తీకమాసం అనంతరం వచ్చే మంగళ మరియు బుధవారాలలో జ్యోతుల కార్యక్రమం ఘనంగా జరుగుతూ ఉంటుంది. మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకాలు, పూజలు, అర్చనలు నిర్వహించి జ్యోతుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మధ్యాహ్నం మెయిన్ బజార్ లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద హెూమగుండ తవ్వే కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది. సాయంత్రం చాగంటి అమ్మ వారిని ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తోగటవీర క్షత్రియులు, అమ్మవారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



జ్యోతుల కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పలు రకాల విద్యుత్ దీపాలంకరణతో, పూలమాలలతో, మామిడి ఆకులతో అలంకరించడం జరిగింది. జ్యోతుల తయారు చేసే దేవర ఇంటి వద్ద నుంచి జ్యోతులు ఆనంద నృత్యంతో వెళ్లే ప్రధాన వీధులన్నీ విద్యుత్ దీపాల అలంకరణతో అలంకరించారు. జ్యోతుల ఉత్సవాలు బుధవారం తెల్లవారుజామున రెండున్నర గంటల కు దేవర ఇంటి నుంచి మొదలు పెడతామని నిర్వాహకులు తెలియజేశారు. మొత్తం తొమ్మిది జ్యోతులు కార్యక్రమం, హెూమగుండ ప్రవేశం, ప్రధాన వీధుల గుండా జ్యోతులు మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో, ఆనంద నృత్యంతో, గణములు చెప్పుకుంటూ సంత మార్కెట్లోని చౌడేశ్వరి ఆలయం వరకు వైభవంగా తీసుకువెళుతారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తొగటవీర క్షత్రియులు, చౌడేశ్వరి దేవి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరుగుతుంది.

## రేషన్ సరుకులను సక్రమంగా అందించండి
## తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికి వినతి పత్రం అందజేత



యాడికి డిసెంబర్ 03 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్ ): మండలంలో ని రేషన్ షాపులలో డిసెంబర్ నెల సరుకులను సక్రమంగా అందించడం లేదని దీనిపైన తగు చర్య తీసుకోవాల్సిందిగా ప్రతాప్ రెడ్డి తహసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నేతిబట్టు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ చౌక ధాన్య డిపో యజమానులు స్టోర్ డీలర్స్ అందరూ మూకుమ్మడిగా ప్రజలకు అందించాల్సిన బియ్యం కంది బేడలు చక్కెర జొన్నలు రాగులు మొదలగు రేషన్ సరుకులని మొదలుపెట్టిన రెండు మూడు రోజులకే అయిపోయాయని అంటున్నారని తెలిపారు. కోటాకు సంబంధించిన రేషన్ సరుకులను అందివ్వాలని అడిగితే ప్రభుత్వం తరపునుంచి స్టాకు తక్కువగా వచ్చిందని, మేమేమీ చేయలేమని, మీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకోండి అంటున్నారని తెలిపారు. నెలపొడుపున రేషన్ బియ్యం సరుకులు అందించాల్సి ఉన్న వారికి ఇష్టమైన సమయాల్లో రేషన్ షాపులు తెరుస్తూ ఆ సమయంలో వెళ్లకపోతే ఆ నెల పేద ప్రజలకు వస్తే అన్న విధంగా రేషన్ షాప్ నిర్వాహకులు వ్యవహరిస్తున్నారని తెలియజేశారు. ఈ విషయం పైన తన చర్యలు తీసుకొని ప్రజలకు అందాల్సిన నిత్యవసర సరుకులను నేతి బోట్టు చంద్రశేఖర్ తెలియజేశారు.

## టిడిపి నాయకులందరూ సభ్యత్వ కార్యక్రమాల్లో
## పాల్గొనాలి: మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు



యాడికి డిసెంబర్ 03 మండల రిపోర్టర్-బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్):మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం మొదలై నెల గడుస్తున్నా స్థానిక గ్రామ, మండల స్థాయి నాయకులు తమ వార్డులలో సభ్యత్వం చేయకుండా అలసత్వం వహిస్తున్నారని తెలుగుదేశం మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు తెలిపారు.ప్రతి నాయకుడు రోజూ కనీసం 20 మందిని టిడిపి సభ్యత్వాలు చేర్పించాలని ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ఆదేశించారని కన్వీనర్ తెలిపారు.టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆదాయం పొందుతున్న స్టోర్ డీలర్లు, ముఖ్య నాయకులు పార్టీ కార్యక్రమాలు విస్మరించారని ఇప్పటి నుండైనా ప్రతి నాయకుడు తమ పరిధిలో సభ్యత్వాలు ప్రతిరోజు తప్పనిసరిగా చేపించాలని మండల కన్వీనర్ రుద్రమ నాయుడు తెలిపారు.

## దద్దాల చారిటబుల్ ట్రస్ట్, వికలాంగుల హక్కుల వేదిక
## ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): 65వ ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా కనిగిరి లోని వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసీపీ ఇన్చార్జి నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో 100 మంది వికలాంగులకు దుప్పట్లు గొడుగులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నేడు వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు.దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రతి సంవత్సరం బ్రెయిలీ దినోత్సవం, వికలాంగుల దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు జరుపుతారని అన్నారు. వారికి వికలాంగుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ వికలాంగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు చట్టాలను సక్రమంగా అమలు చేయాలని వారి అభ్యున్నతికి తోడ్పడాలని కోరారు. అనంతరం మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసిపి ఇన్చార్జి నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం చేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యాలరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రావు, వార్డ్ కౌన్సిలర్లు శ్రీరాం సతీష్,దేవరాజ్, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతగుంట్ల కిషోర్ , సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, అంధుల సంఘం అధ్యక్షుడు పాలడుగు నాగేశ్వరరావు, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గోన దానయ్య, వికలాంగుల హక్కుల వేదిక కార్యదర్శి వేముల మైనర్ బాబు, వికలాంగులకు వేదిక మహిళా అధ్యక్షురాలు శ్రీ రామలక్ష్మి, వెంకటేశ్వర్ రెడ్డిగంట సుజాత, శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ మహిళా నాయకురాలు నాగమణి,భారతి,వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లినేని సురేంద్రకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆశ్రిత నివాళి..!
## బొల్లినేని సురేంద్ర మృతి పార్టీకి తీరని లోటు..!
### ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):టిడిపి రాష్ట్ర రైతు సంఘ కార్యనిర్వహణ అధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు కుమారుడు నందమూరి బాలకృష్ణ అభిమాని సోషల్ మీడియా సైనికుడు టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు బొల్లినేని సురేంద్ర మృతి పార్టీకి తీరని లోటని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గం కలిగిరి మండలం పెదపాడు గ్రామానికి చేరుకున్నబొల్లినేని సురేంద్ర పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేసేవారు అన్నారు. చిన్న వయసులోనే తిరిగి రాని లోకానికి వెళ్లడం బాధాకరమని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. సురేంద్ర తండ్రి బొల్లినేని రామారావును పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా వారి కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నియోజకవర్గంలోని 8 మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు ఉన్నారు.



## ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో
## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా.....
### నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం..!



ఎర్రగొండపాలెం మండల రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్):నేడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని ముస్లిం యూత్ సొసైటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి కేక్ కటింగ్ అనంతరం వికలాంగుల హక్కుల పోరాట జిల్లా నాయకులు గుమ్మా రాజయ్య గారికి ఘనంగా సన్మానించడం



జరిగింది.డాక్టర్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ. అంగవైకల్యం అనేది శారీరకంగా వీరికి ఉన్న మానసికంగా కాదు అని వీరు తలుచుకుంటే ఏ పనైనా సాధిస్తారు అని అన్నారు అలాగే వీరికి స్వచ్ఛంద సంస్థల వారు ప్రభుత్వము సహాయ సహకారాలు అందించాలని అప్పుడే వీరిలో ఆత్మవిశ్వాసం తో పాటు ధైర్యంగా ఉంటారని అలాగే మా వంతు ముస్లిం యూత్ సొసైటీ ద్వారా అంగవైకల్య వికలాంగుల తరఫున ఎటువంటి సాయం చేయడానికి అయినా మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మౌలానా హిదాయతుల్లా గారు మాట్లాడుతూ ముస్లిం యూత్ సొసైటీ సేవా కార్యక్రమాలు చేయటం చాలా సంతోషకరమైన విషయం వాటిలో ఎంతోమందికి రక్తదానము చేసి ప్రాణాలు కాపాడారు అలాగే రంజాన్ నెలలో ముస్లిం నిరుపేదలకు రంజాన్ తోఫా అందించటము,అలాగే చాలామందికి సహాయ సహకారాలు అందించారు ఈరోజు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో నేను పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు అంగవైకల్యంగా ఉన్నవారికి వారిలో ధైర్యాన్ని నింపుతూ వారికి నిత్యవసర సరుకులు అందిస్తున్న ముస్లిం యూత్ సొసైటీ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలోషేక్ సత్తార్, షేక్ ఖాసిం, షేక్ చోటు, షేక్ బాషా, షేక్ నాజ్ భాష, షేక్ హుస్సేన్, షేక్ హుస్సేన్, షేక్ ఖాసిం సాహెబ్,వికలాంగ పోరాట సమితి నాయకులు పాలఅంకయ్య, చిన్నయ్య , కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దోర్నాల స్టేషన్‌ను తనిఖీ చేసిన మార్కాపురం డీయస్పీ నాగరాజు



దోర్నాల, మండల రిపోర్టర్ ఆవులయ్య, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల స్టేషన్‌ను మార్కాపురం డీయస్పీ నాగరాజు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా.. ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు డీయస్పీ నాగరాజు తెలిపారు. దోర్నాల మండలంలో దొంగతనాలు అరికట్టేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, అలాగే ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడిపేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం సీఐ ప్రభాకర్‌రావు, ఎస్సై మహేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మరియు అనుబంధ శాఖ ఆధ్వర్యంలో ఊళ్ళ పాలెం మరియు కనుమళ్ళ గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- సింగరాయకొండ మండలంలోని ఊళ్ళ పాలెం మరియు కనుమళ్ళ గ్రామాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమమును నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి,వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు, మత్స్య సహాయకులు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి వి సుధాకర్ మాట్లాడుతూ రబి 2024-25 సీజన్ పంట కాలములో ప్రధాన పంటలు వేసిన తరువాత తప్పనిసరిగా పంట నమోదు చేయించుకొనవలసినదిగా రైతులకు తెలియజేసినారు. రబీ సీజన్-2024 కి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం క్రింద ప్రతి ఒక్క రైతు వరి పంటకి ఎకరానికి 215 రూపాయలు రైతు వాటా కింద ప్రీమియం మీసేవ కేంద్రాలలో చెల్లిస్తూ, గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పొందిన పంట ధ్రువీకరణ పత్రము, పాసు పుస్తకం నకలు మరియు వ్యక్తిగత వివరాలతో పాటుగా సమర్పించ వలసిందిగా తెలియజేశారు. అనంతరం వ్యవసాయ అధికారి వరి పంటలో క్షేత్ర సందర్శన చేసి వరిలో ముఖ్యంగా ఆకు ముడత తెగులు మరియు దోమ ఆశించినట్లుగా గమనించడం జరిగినది వీటికి సంబంధించి సస్య రక్షణ మరియు నివారణ చర్యలుగా క్లోరిపైరిపాస్ 20 ఇ సి 2.5 మీ లి లేదా క్లోరాంత్రానిలిప్రోల్ 0.3 మీ.లి ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయవలసినదిగా తెలియజేయడం జరిగినది.

## ఘనంగా ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా ఈరోజు సింగరాయకొండలోని భవిత కేంద్రం నందు చిన్నారుల మధ్య ఘనంగా వేడుకలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి కె శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజం మరియు అభివృద్ధి యొక్క ప్రతి స్థాయిలో విభిన్న ప్రతిభావంతుల హక్కులు మరియు వారి శ్రేయస్సును ప్రోత్సహించడానికి, రాజకీయ, సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక జీవితంలోని అన్ని అంశాలలో వీరికి పరిస్థితిపై అవగాహన పెంచడానికి ప్రపంచవ్యాప్తంగా ఈ రోజు విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరుపుకుంటారని తెలియజేశారు. సమాజంలో విభిన్న ప్రతిభావంతులను చిన్నచూపుతో చూడకుండా వారికి సముచిత స్థానం ఇవ్వాలని తెలియజేశారు.విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం రాష్ట్ర కార్యదర్శి షేక్.అజీమ్ చిన్నారులకు బహుమతులు ప్రధానం చేయగా,శీలం సుబ్రహ్మణ్యం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు భోజన వసతి కల్పించారు.సభకు ప్రధానోపాధ్యాయులు అగ్రిబోయిన రాంబాబు అధ్యక్షత వహించి విద్యార్థుల తల్లితండ్రులకు మనోధైర్యం కల్పించారు.కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ కె.శ్రీకాంత్, భవిత కేంద్రం సిబ్బంది శ్రీ రామిరెడ్డి, టి. కోటయ్య, ప్రధానోపాధ్యాయిని బి.రమాదేవి, పంతగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుండపోత వర్షం రహదారులు అస్తవ్యస్తం



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):వరికుంటపాడు మండలం లో సోమవారం రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని నాయుడు పల్లి బ్రిడ్జి వద్ద నీటి ఉధృతితో మట్టి నీటిలో కొట్టుకొని పోవడంతో పరిసర గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. సమాచారం తెలుసుకున్న స్థానిక నాయకులు పంచాయతీ అధికారులు వెంటనే మరమ్మతులు చేసి తాత్కాలికంగా రాకపోకలకు సౌకర్యం కల్పించారు. వర్షం తగ్గిన వెంటనే శాశ్వత పరిష్కారం దిశగా ఏర్పాట్లు చేస్తామని అధికారులు తెలిపారు.

## ఫెంగల్ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఏఓ వనమా రవికుమార్



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): వరికుంటపాడు మండలం లోఫెంగల్ తుఫాను వలన గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పైర్లను వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు తగు సూచనలు తెలియజేయడం జరిగినది. వరికుంటపాడు మండలంలో



జి.కొండారెడ్డిపల్లి, కొండ్రాజు పల్లి గ్రామాలలో కోత దశలో ఉన్న వరి పైరు తో పాటు విరువూరు గ్రామంలో గత వారంలో నాటిన శనగ పంట దెబ్బతిన్నట్లు గుర్తించామని వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి సేకరించిన పంట నష్ట వివరాలను తదుపరి చర్యల కొరకు ఉన్నతాధికారులకు నివేదించడం జరిగినది అని తెలిపారు. వర్షాలు ఆగిన వెంటనే 13-0-45 పొటాషియం నైట్రేట్ ఒక కేజీ ఎరువు మందుతోపాటు హెక్సకోనజోల్ అనే శిలీంద్ర నాశని ముందును 400 మిల్లీలీటర్లు ఒక ఎకరానికి నీటితో కలిపి పంటపై పిచికారి చేసుకున్నట్లయితే అధిక తేమ వలన వచ్చే తెగుళ్లను నివారించుకోవచ్చు అని తెలిపారు.

## ప్రకాశం మహిళా కబడ్డీ జిల్లా జట్టు ఎంపిక



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-ప్రకాశం జిల్లా సీనియర్ మహిళా కబడ్డీ జట్టును పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిక చేసినట్లు ప్రధానోపాధ్యాయులు డివిస్ ప్రసాద్ తెలిపారు.ఈ జట్టు 71 వ ఆంధ్ర సీనియర్ స్త్రీ,పురుషుల కబడ్డీ ఛాంపియన్ షిప్ లో పాల్గొనున్నట్లు ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కుర్రా.భాస్కరరావు సెక్రెటరీ పూర్ణ చంద్రరావు తెలిపారు. వారం రోజులుగా పాకలో జరుగుతున్న కబడ్డీ కోచింగ్ క్యాంప్ ఫైనల్ సెలక్షన్స్ ను జి.శ్రీనివాసరావు కె. శ్రీ లక్ష్మీ ఆధ్వర్యంలో జరిగినట్లు పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు పి.హజరత్తయ్య తెలిపారు. వీరు ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో 7/12/24 నుండి 10/12/24 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నారు

### ఎంపికైన జట్టు వివరాలు:-

వి.అర్చన,కె.భూమిక,కె.నందిని,కె.సౌమ్య, వి.అపర్ణ,కె.విజయలక్ష్మి,కె.త్రిగుణ,కె.సిపోరా (పాకల)కె.నిరీష,వి.రోహిణి (కరేడు) ఎం.కీర్తి రెడ్డి (కనిగిరి) సి.హెచ్. సింధు (కంభాలదిన్నె)

## టంగుటూరులో ఘనంగా బాబు రాజేంద్రప్రసాద్ జయంతోత్సవం!



టంగుటూరు మండల్ రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- భారతదేశ మొదటి రాష్ట్రపతి దివంగత నేత బాబు రాజేంద్రప్రసాద్ జయంతోత్సవం టంగుటూరు గ్రంథాలయ ఆవరణంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. తదనంతరం పలువురు వక్తలు ఆయన దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు తదితరులు మరియు గ్రంథలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన్ రాజు విద్యార్థులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం భవిత మెట్లు ప్రగతికి మెట్లు



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సమగ్ర శిక్ష, కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, స్వచ్ఛంద సంస్థ ల ఆధ్వర్యంలో స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కనిగిరి భవిత కేంద్రం వారు ఆటల పోటీలు నిర్వహించి దివ్యాంగ చిన్నారులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ ఛైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మానసిక,శారీరక దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు.ప్రభుత్వం వీరి కోసం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కనిగిరి మండల విద్యాధికారి నారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంజీవ్ మాట్లాడుతూ భవిత కేంద్రంలో స్పీచ్, ఫిజియో థెరపి సేవలు అందించడంతో పాటు ఎక్సార్ట్,ట్రాన్స్‌పోర్టు అలవెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విభిన్న ప్రతిభవంతులకు 10 వ తరగతిలో పాస్ మార్కులు 10 గా ప్రకటించారని అని గుర్తుచేశారు.దివ్యాంగుల హక్కును, శ్రేయస్సును, ప్రోత్సహించడానికి వారి పరిస్థితిపై పలు సూచనలను సూచించారు.ఈ సమావేశంలో న్యాయ సేవాధికార సంస్థ దివ్యాంగులకు న్యాయ సహాయం కోసం అందిస్తున్న సేవలను వివరించారు.ఈకార్యక్రమంలో స్పెషల్ టీచర్ తిరుపతమ్మ, ఐ ఈ ఆర్ పి లు సైమన్, గోపాల్ కృష్ణయ్య, మెప్మా సి ఎం ఎం రఘు పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,ఎ టీ బి సి రిజనల్ సెక్రటరీ రెవ.గూడూరి బంగారయ్య,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు బోర్డు ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ!



టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- స్థానిక పొగాకు బోర్డు వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని టీ నాయుడుపాలెం గ్రామంలో రైతులకు శిక్షణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పొగాకు పంటల సస్య రక్షణ చర్యలు, సుస్థిర వ్యవసాయ పద్ధతులు, పురుగు మందుల వాడకం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు, జీవ సంబంధిత పురుగు మందుల వాడకం, పురుగుమందుల అవశేషాలు నిర్మూలన, పొగాకులో తలతుంచి పిలకమందుల వాడకం వల్ల వచ్చే



లాభాలు గురించి, వివిధ రకాల శిలీంద్రనాశినుల తెగుళ్ళ నివారణ, మేలైన నారుల ఎంపిక, ఎరువుల యాజమాన్యం ,నీటిలో కరిగించి వాడే ఎరువుల మోతాదు గురించి, పొగాకేతర అన్యపదార్థాల నిర్మూలన తదితరాల గురించి రైతులకు క్షేత్రస్థాయి సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టంగుటూరు వేలం నిర్వహణ అధికారి అట్లూరి శ్రీనివాసరావు క్షేత్రస్థాయి అధికారి జీ ఉపేంద్ర వివిధ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు రైతులు బోర్డు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు బొబ్బిలి టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.సతీష్ కుమార్...



విజయనగరం,జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్ -(శుభోదయం న్యూస్):ఆర్టీసీ కాంప్లెక్స్ మెయిన్ రోడ్ లో, ప్రైవేట్ బస్సు ట్రాఫిక్ కి అంతరాయం కలిగించింది. ఈ విషయం తెలుసుకున్న బొబ్బిలి టౌన్ సర్కిల్



ఇన్స్పెక్టర్ కే సతీష్ కుమార్. ట్రాఫిక్ నీ క్లియర్ చేశారు. బస్ డాక్యుమెంట్స్ పరిశీలించగా. పొల్యూషన్ డాక్యుమెంట్ గడువు ముగిసినందువలన .ప్రైవేట్ బస్సు కు 2,250రూ,, ఫైన్ వేశారు.

## ఆంధ్రప్రదేశ్ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అదనపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పి.శివశంకర్ నియామకం....



విజయవాడ, (శుభోదయం న్యూస్): ఈరోజు విజయవాడలో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది...పి. శివశంకర్ ని



నియమించడం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్స్ , దేవలూటి శంకర్, ముత్తుకూరి చిరంజీవి, మాదాసు రంగనాయకులు, నల్లబోతుల శ్రీనివాసులు, బాలయ్య, శ్రీనివాసులు, డి. కాశిరావు, ఎ.కాశయ్య, కౌలూరి శ్రీనివాసులు, రమణ, కల్లూరి వెంకటేశ్వర్లు, కేతిగుంట్ల సుబ్బారాయుడు, గోపి, శ్రీధర్, కనిగిరి బాల వెంకటరమణ, బొప్పరాజు రమణయ్య, నారాయణ, చందలూరి శ్రీనివాసులు, తుంబేటి సుబ్రహ్మణ్యం, కృష్ణ మూర్తి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# స్పోర్ట్స్ న్యూస్

## అశ్విన్.. అవసరమెంత?

రవిచంద్రన్ అశ్విన్.. భారత్ తరపున టెస్టుల్లో 536 వికెట్లు తీయడంతో పాటు ఎన్నో విజయాల్లో పాలు పంచుకున్న అనుభవం అతడిది.

పేలవ ఫామ్‌తో ఇబ్బంది

రవిచంద్రన్ అశ్విన్.. భారత్ తరపున టెస్టుల్లో 536 వికెట్లు తీయడంతో పాటు ఎన్నో విజయాల్లో పాలు పంచుకున్న అనుభవం అతడిది. ఆఫ్ స్పిన్నర్‌గానే కాకుండా టెయిలెండర్‌లో బ్యాటింగ్‌కు దిగి విలువైన పరుగులతో ఆకట్టుకున్న నేపథ్యం. కానీ ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో మాత్రం అతడు జట్టు ప్రణాళికల్లో ఉండడం లేదు. ఎందుకంటే ఇటీవలి ఫామ్‌తో పాటు అక్కడి పరిస్థితులు, జట్టు వ్యూహాల కారణంగా టీమ్ మేనేజ్‌మెంట్ 38 ఏళ్ల అశ్విన్‌కన్నా వాషింగ్టన్ సుందర్ వైపు మొగ్గు చూపుతోంది. మరోవైపు పాత రికార్డులను కాకుండా కోచ్ గంభీర్ తమ ఆటగాళ్ల ప్రస్తుత ఫామ్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నాడు. అందుకే న్యూజిలాండ్‌తో సిరీస‌లో విశేషంగా రాణించిన సుందర్‌ను వెంటనే ఆసీసతో తొలి టెస్టుకు ఎంపిక చేశారు. ఈనెల 6 నుంచి అడిలైడ్‌లో జరిగే గులాబీ టెస్టుకు కూడా ఇదే బౌలింగ్ కూర్పుతో వెళ్లే అవకాశం ఉంది. ఆస్ట్రేలియాలో అశ్విన్ ఉత్తమ బౌలింగ్ (4/55) ప్రదర్శన 2021 అడిలైడ్ టెస్టులోనే వచ్చింది. 'సెనా' జట్లుగా పేర్కొనే దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలపైనా అతడికిదే బెస్ట్ కావడం గమనార్హం. ఇక తాజా సిరీసకు ముందు కివీసతో జరిగిన మూడు టెస్టుల సిరీసలో అశ్విన్ తీసింది తొమ్మిది వికెట్లే. ఇందులో రెండు టెస్టులు పూర్తిగా స్పిన్‌కు అనుకూలించినా ప్రభావం చూపలేకపోయాడు. అదీగాకుండా.. ఇప్పటివరకు 'సెనా' జట్లపై ఒక్కసారి కూడా ఐదు వికెట్లు తీయలేకపోవడం మైనస‌గా మారింది. మొత్తంగా 43 మ్యాచ్‌ల్లో 71 వికెట్లు తీశాడు. అందుకే అతడికి మిగతా నాలుగు టెస్టుల్లో చాన్స్ లభించడం కష్టమే. అటు జడేజా మాత్రం ఒకసారి ఐదు వికెట్ల ఫీట్ సాధించగలిగాడు. అలాగే ఈ జట్లపై ఐదు హాఫ్ సెంచరీలు, ఓ సెంచరీ కారణంగా ఇప్పటివరకు టీమిండియా అశ్విన్‌కన్నా జడేజా వైపు మొగ్గుచూపింది. అయితే గత పదేళ్ల కాలంలో 'సెనా' జట్లపై ఒక్కసారి మాత్రమే వీరి నుంచి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల ఫీట్ నమోదు కావడం ఆందోళనపరిచే విషయం. బ్యాటింగ్ విషయానికి వస్తే ఈ ఇద్దరికన్నా సుందర్ టెక్నికల్‌గానూ అదరగొడుతున్నాడు. కివీసపైనే కాకుండా పెర్త్ టెస్టులో, వామప్ మ్యాచ్‌లోనూ మెరుగ్గా ఆడాడు. అదీగాకుండా అశ్విన్, పాతికేళ్ల సుందర్ మధ్య వయస్సు అంతరం కూడా ప్రభావం చూపుతోంది. ఇలాంటి పరిస్థితిల్లో అశ్విన్, జడేజాలకు తుది జట్టులో చోటెక్కడ? అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఒకవేళ సుందర్‌కు గాయమైనా వికెట్ స్పందనను బట్టి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఇద్దరు స్పిన్నర్లు అవసరమనుకున్నా సుందర్‌కు జతగా జడేజాతో వెళ్తారనడంలో సందేహం లేదు.

## దూబె-సూర్య సిక్సుల మోత..

## బౌలర్లకు నరకం చూపించారు




: టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన బ్యాట్ పవర్ ఏంటో మరోమారు చూపించాడు. అతడికి పించ్ హిట్టర్ శివమ్ దూబె కూడా తోడవడంతో బౌలర్లకు పట్టపగలే చుక్కలు కనిపించాయి. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన బ్యాట్ పవర్ ఏంటో మరోమారు చూపించాడు. అతడికి పించ్ హిట్టర్ శివమ్ దూబె కూడా తోడవడంతో బౌలర్లకు పట్టపగలే చుక్కలు కనిపించాయి. ఇద్దరూ సిక్సులు కొట్టడంలో పోటీపడటంతో పరుగుల వానలో ప్రత్యర్థి జట్టు తడిసి ముద్దయింది. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో ఈ అద్భుతం చోటుచేసుకుంది. ముంబై జట్టు తరపున బరిలోకి దిగిన సూర్య–దూబె ఆకాశమే హద్దుగా చెలరేగారు. సర్వీసెస్ బౌలర్లను ఉతికి ఆరేశారు.

### సిక్సుల హోరు

సూర్యకుమార్ బౌండరీల మీద ఫోకస్ చేస్తే దూబె సిక్సులు కొట్టడమే పనిగా బ్యాటింగ్ చేశాడు. అయితే స్కై కూడా తగ్గలేదు. తన స్టైల్‌లో పలు భారీ షాట్లు బాదాడు. మొత్తంగా ఇద్దరూ కలసి 11 సిక్సులు కొట్టారు. సూర్య 46 బంతుల్లో 7 బౌండరీలు, 4 సిక్సుల సాయంతో 70 పరుగులు చేశాడు. దూబె 37 బంతుల్లో 2 ఫోర్లు, 7 సిక్సుల సాయంతో 71 పరుగులు చేశాడు. ఇద్దరూ నాటౌట్‌గా నిలిచారు. ఒకరితో ఒకరు పోటీపడి సిక్సులు కొట్టారు. దీంతో అపోజిషన్ టీమ్ బౌలర్లు గుడ్లు తేలేశారు. వీళ్లిద్దరి ధాటికి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ముంబై 20 ఓవర్లలో 192 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.

### బౌలింగ్ భేష్

ఛేజింగ్‌కు దిగిన సర్వీసెస్ టీమ్ 19.3 ఓవర్లలో 153 పరుగులు మాత్రమే చేయగలిగింది. స్టార్ ఆల్‌రౌండర్ శామాత్రమే చేయగలిగింది. స్టార్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ 4 ర్దూల్ ఠాకూర్ 4 వికెట్లతో ప్రత్యర్థి నడ్డి విరిచాడు. అతడికి తోడుగా షమ్స్ ములానీ కూడా 3 వికెట్లతో రాణించాడు. ఇక, ముంబై బ్యాటింగ్‌లో సూర్య–దూబె పార్ట్‌నర్‌షిప్ హైలైట్‌గా నిలిచింది. ఆ జట్టు సారథి అజింక్యా రహానె (20) మంచి స్టార్ట్ లభించినా దాన్ని సద్వినియోగం చేసుకోలేదు. ఇటీవల నిర్వహించిన ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్‌లో అన్‌సోల్డ్‌గా మిగిలిన టాలెంటెడ్ బ్యాటర్ పృథ్వీ షా (0) గోల్డెన్ డకౌట్ అయ్యాడు. తర్వాతి మ్యాచుల్లో అయినా ఈ ఓపెనర్ రాణిస్తాడేమో చూడాలి.



## ఆ 'బంతి' రక్తసిక్తం..

## ఫుట్ బాల్ లోనే మరణాలు అధికం ఎందుకు?



ప్రపంచంలో అత్యంత ఫాలోయింగ్ ఉన్న స్పోర్ట్స్ ఏదంటే భారతీయులు బహుశా క్రికెట్ పేరే చెబుతారేమో? కానీ, ఆ స్థానం ఫుట్ బాల్ ది. ఒలింపిక్స్ జరుగుతుంటే ఉద్రిక్తతలు కనిపించవు.. క్రికెట్ అంటే జెంటిల్ మెన్ గేమ్.. మ్యాచ్ ల సందర్భంగా అంతగా వాడివేడి ఉండదు.. కానీ, ఫుట్ బాల్ అంటే అలా కాదు.. లాటిన్ అమెరికా, యూరప్ ఖండాలు ఊగిపోతాయి.. ప్రాణాలు తీసేంత ఉన్మాదం.. ప్రాణాలు పెట్టేంత అభిమానం.. / సెల్ఫ్ గోల్ కొట్టాడని కాల్చేశారు.. లాటిన్ అమెరికాను ఫుట్ బాల్ మెట్టినిల్లుగా చెప్పొచ్చు.. ఇక్కడ డ్రగ్స్, ఫుట్ బాల్ అత్యంత పాపులర్ అంటారు. కొలంబియా, బ్రెజిల్, అర్జెంటీనా, చిలీ, పెరూ, ఉరుగ్వే దేశాల జట్లు ప్రపంచ ఫుట్ బాల్ లో లాటిన్ అమెరికా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఇక 1994 ప్రపంచ కప్ లో కొలంబియా ఆటగాడు ఆండ్రెస్ ఎస్కోబార్ సెల్ఫ్ గోల్ కొట్టడంతో ఆ జట్టు ముందు రౌండ్ కు వెళ్లలేకపోయింది. దీంతో ఎస్కోబార్ ను తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు కాల్చివేశారు. దీనివెనుక ఉన్నది డ్రగ్ మాఫియానే అని చెబుతారు.

మెస్సీని 'బంధించారు'


కొన్ని నెలల కిందట కోపా అమెరికా కప్ లో అర్జెంటీనా కెప్టెన్, ప్రపంచ చాంపియన్ లయోనల్ మెస్సీని అభిమానులు దాదాపు బంధించినంత పనైంది. బ్రెజిల్ తో మ్యాచ్ అనుకుంట.. తీవ్ర ఉత్కంఠతో జరగడంతో మెస్సీ గది నుంచి బయటకు రాలేకపోయాడు.

ఉద్రిక్తతలు.. ఉద్వేగాలు

ఫుట్ బాల్ మ్యాచ్ అంటే తీవ్ర ఉద్రిక్తతలు, ఉద్వేగాలు. మ్యాచ్ గెలిచినా ఓడినా అంతే. ఇక అభిమానుల సందడి చెప్పక్కర్లేదు. తమ దేశ, క్లబ్ జట్లను విపరీతంగా ఆరాధించేవారు ఏ చిన్న పొరపాటు జరిగినా అంతే తీవ్రంగా స్పందిస్తుంటారు. ఇలానే తాజాగా గినీ దేశంలో ఘర్షణలు చెలరేగి వందమందిపైగా ప్రాణాలు కోల్పోయారు. చరిత్రలో చూస్తే ఇలాంటి సంఘటనలు ఎన్నో..?

గోల్స్ తక్కువ.. గోల ఎక్కువ..

ఫుట్ బాల్ ప్రపంచ చాంపియన్ అర్జెంటీనాను అనామక జట్టు అయినా ఓడించగలదుప్రపంచ చాంపియన్ అర్జెంటీనాను అనామక జట్టు అయినా ఓడించగల. ఆటగాళ్ల సామర్థ్యం, పోటీ అంతగా ఉంటుంది. చాలా మ్యాచ్ లలో గోల్స్ కూడా నమోదు కాకుండా డ్రా అవుతాయి. ఒకవేళ చేసిన గోల్స్ కూడా తక్కువే ఉంటాయి. ఇక హూలిగన్లు అని వీరాభిమానులు ఉంటారు. వీరిని ఫుట్ బాల్ పోకిరీలుగా చెప్పొచ్చు. తమ జట్టు గెలిచిందంటే సరే.. ఓడితే మాత్రం వీరి ఆగడాలు చెప్పలేం.



## మొత్తానికి బుమ్రాకు భయపడ్డ మైకేల్ వాన్!

## బ్యాటింగ్ ఆర్డరులో మార్పులు చేసుకోక తప్పదా?

పెర్త్ టెస్టులో జస్ప్రీత్ బుమ్రా అద్భుత ప్రదర్శనతో భారత్ విజయం సాధించి, సిరీస్‌లో 1–0 ఆధిక్యం సంపాదించింది. ప్రపంచంలోని అత్యుత్తమ పేసర్లలో ఒకరైన బుమ్రా, తన వేగం, లైన్, లెంగ్త్‌తో ఆస్ట్రేలియా బ్యాటర్లను ముప్పతిప్పలు పెట్టాడు. ఈ సందర్భంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్, బుమ్రాను ఎదుర్కోవడానికి ఒక సరళమైన మార్పు అవసరం అని పేర్కొంటూ, ఆస్ట్రేలియా తప్పిదాల నుంచి ఇంగ్లండ్ నేర్చుకోవాలని సూచించారు. 2025లో ఇంగ్లండ్ భారత్‌లో సుదీర్ఘ పర్యటన చేపట్టనుంది, ఇందులో 5 టెస్టులు, 5 టీ20లు, 3 వన్డేలు ఉంటాయి. ఈ సిరీస్‌లో బుమ్రా కీలక పాత్ర పోషిస్తాడని ఊహిస్తూ, వాన్ ఇంగ్లండ్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లను సమర్థవంతంగా వినియోగించాలని పిలుపునిచ్చాడు. ఆస్ట్రేలియాతో జరిగిన ఒక టెస్ట్ మ్యాచ్‌లో కుడిచేతి వాటం బ్యాటర్లపై బుమ్రా చూపిన ప్రభావాన్ని గుర్తు చేస్తూ, లెఫ్ట్ హ్యాండర్లు ఎక్కువగా ఉండడం అవసరం అని తెలిపారు. వాన్ తన కాలమ్‌లో పేర్కొన్నట్లుగా, బుమ్రా తన వేగంతో కుడిచేతి బ్యాటర్లకు ఎక్కువ ప్రమాదకరంగా మారాడు.ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో తమ విజయంలో కీలకపాత్ర పోషించినప్పటికీ, భారత్ పర్యటన సమయంలో అతనికి ముందుభాగంలో మరింత ప్రాధాన్యత కల్పించాలని వాన్ అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు బుమ్రా ప్రభావాన్ని స్పష్టంగా చూపించగా, జట్టు సమతౌల్యాన్ని సాధించడానికి, బుమ్రా దాడిని తిప్పికొట్టడానికి అందరూ అందుబాటులో ఉన్న వ్యూహాలను పరిశీలిస్తున్నారు.

